



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11   సంచిక :23   పేజీలు : 12   సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)   ప్రచురణ : విశాఖపట్నం   శనివారం 28 సెప్టెంబర్ 2024   వెల : 5/-రూ॥

VOLUME :11   ISSUE :23   PAGES : 12   EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )   PUBLISHED : VISAKHAPATNAM   SAT 28 SEPTEMBER 2024   PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole  Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నా మతం మానవత్వం..
# ఇదే రాసుకోండి

**ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోంది**

**నా కులం ఏందో అందరికీ తెలుసు.. నా మతం మానవత్వం అని డిక్లరేషన్ లో రాసుకోండి: జగన్**

- దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు నోటీసులు
- లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు
- లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు
- బాబు హయాంలో 15 సార్లు, మా హయాంలో కూడా 18 సార్లు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపాం
- కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు
- భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?

- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్న




పెన్ పవర్ డెస్క్:నా మతం ఏమిటని అడుగుతున్నారు.. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తానని ఉద్ఘాటించారు. ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందంటూ చంద్రబాబు క్షుద్ర రాజకీయాలపై అధ్యక్షులు,

వివరాలు 2లో..

## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది




- వెల్లడించిన కేరళ ఆరోగ్య శాఖ
- విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి వ్యాధి
- ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కేరళలో మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. ఇటీవల విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. అతడి నమూనాలను పరీక్షలకు పంపించగా పాజిటివ్‌గా

వివరాలు 2లో..

## ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- తిరుమల కోట్ల మంది హిందువుల పుణ్యక్షేత్రమన్న చంద్రబాబు
- భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని వ్యాఖ్య
- ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విన్నపం



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం పూర్తిగా రాజకీయరంగు పులుముకుంది. తిరుమల పర్యటనకు వెళుతున్నానని జగన్ ప్రకటించిన తర్వాత... ఈ వ్యవహారం మరింత ముదిరింది. క్రైస్తవుడైన జగన్ తిరుమల డిక్లరేషన్ పై సంతకం చేసిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రమని సీఎం చెప్పారు. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు,

వివరాలు 2లో..

## సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!



- మే-జూన్ సమయంలో మునిగిపోయిందన్న అమెరికా రక్షణశాఖ సీనియర్ అధికారి
- శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేసిన అధికారి
- అలాంటి సమాచారం తమ వద్ద లేదన్న వాషింగ్టన్‌లోని చైనా రాయబారి

పెన్ పవర్ డెస్క్:చైనాకు చెందిన అణుశక్తి సామర్థ్యం కలిగిన అత్యాధునిక జలాంతర్గామి ఒకటి సముద్రంలో మునిగిపోయింది. ఈ ఏడాది తొలి నాళ్లలో మునిగిపోయిందని అమెరికా రక్షణ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు గురువారం వెల్లడించారు. చైనా తన సైనిక సామర్థ్యాలను

వివరాలు 2లో..

## పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- బాధితురాలి ఆరోపణలు నిరాధారమైనవన్న జానీ మాస్టర్
- ఆమెతో తానే ఇబ్బందులు పడ్డానన్న జానీ మాస్టర్
- ఈ విషయాన్ని దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు విచారిస్తున్నారు. అతనిని పోలీసులు మూడోరోజు కస్టడీకి తీసుకున్నారు. రికార్డ్ చేసిన బాధితురాలి స్టేట్‌మెంట్‌ను అతని ముందు ఉంచి పోలీసులు విచారణ జరిపారు. విచారణలో జానీ మాస్టర్ షాకింగ్ విషయాలు చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయి.మీడియా కథనాల మేరకు.... ఆమె చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని విచారణలో జానీ మాస్టర్ తెలిపాడు. ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో వేధింపులకు గురి చేసిన

వివరాలు 2లో..

## జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్న షర్మిల
- నిజానిజాలు ప్రజలకు తెలియాలని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ అందరికీ వర్తిస్తుందన్న షర్మిల




పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ కల్తీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఆమె అన్నారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈ దారుణ ఘటనపై ప్రజలకు నిజానిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను

వివరాలు 2లో..

## జగన్ ఎందుకు సంతకం చేయాలి?

- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం పెట్టరన్న భూమన
- సంతకం చేయకుండానే స్వామివారిని దర్శించుకుంటామని వ్యాఖ్య
- తమను ఎవరూ అడ్డుకోలేరన్న టీటీడీ మాజీ చైర్మన్



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిపై తమకు విశ్వాసముందంటూ డిక్లరేషన్ లో జగన్ సంతకం చేయాల్సిందేనని కూటమి నేతలు, హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. డిక్లరేషన్ పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించారు. జగన్ ఆ పని చేయరని స్పష్టం చేశారు. సంతకం చేయకుండానే శ్రీవారిని దర్శించుకుంటామని చెప్పారు. తమను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో తిరుమల పర్యటనను జగన్ రద్దు చేసుకోవడం గమనార్హం.

## అన్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం
- హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు
- టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటనకు వెళతానని ప్రకటన వెలువడగానే, అన్యమతస్తులు–డిక్లరేషన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమల శ్రీవారి దర్శనానికి

వివరాలు 2లో..



## వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం జరిగిందన్న ఆనం
- వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనన్న ఆనం



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఒక హాఫ్ టికెట్ అని టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన హిందువా? లేక క్రిస్టియనా? అని ప్రశ్నించారు. వందేళ్ల క్రితం 1925లో వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుందని చెప్పారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు వైఎస్ కుటుంబం ఏసుక్రీస్తునే నమ్ముతోందని తెలిపారు. జగన్ తల్లి విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిల

వివరాలు 2లో..

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ

పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రాను న్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో రేపు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# దశాబ్దంలో ఎంతో మార్పు... ఫలితాలు ఇస్తున్న మేక్ ఇన్ ఇండియా

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్' 10 ఏళ్లు పూర్తి చేసుకుంది.సాధ్యమైనన్ని రకాలుగా 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. సంస్కరణల మార్గంలో భారతదేశం పురోగతిలో సాగిపోతూనే ఉంటుంది. మనమందరం కలిసికట్టుగా స్వయంసమృద్ధి ('ఆత్మనిర్భర్ భారత్') దిశగా, అభివృద్ధి చెందినటువంటి భారతదేశాన్ని ('వికసిత్ భారత్'ను) ఆవిష్కరించుదామని ప్రధాని పిలుపు ఇచ్చారు. మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి. గడచిన దశాబ్ద కాలంగా దీక్ష విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారికి ప్రధాన మంత్రి తన కృతజ్ఞతలు తెలిపారు.భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.10 సంవత్సరాల క్రితం సెప్టెంబరు 25, 2014న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ చొరవ, తయారీపై భారతదేశం పునరుద్ధరణ దృష్టిని లక్ష్యంగా చేసుకుంది. భారతదేశాన్ని అత్యంత ఇష్టపడే ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశ్యం. పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ రంగాలలో ఎగుమతులను పెంచడంలో సహాయపడింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రపంచ వేదికపై భారతీయ వ్యాపారాలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను సృష్టించింది. 'మేక్ ఇన్ ఇండియా' వెనుక ఉన్న విశాల దృక్పథాన్ని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఆత్మనిర్భర్ భారత ని నిర్మించాలనే తన ప్రభుత్వ లక్ష్యంతో ఎలా సక్సెస్ అయ్యిందో పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్‌తో ఈ 10 సంవత్సరాలలో భారతదేశం ఎంత మారిపోయింది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధిగల దేశంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. సంస్కరణలలో భారతదేశం పురోగతి కొనసాగుతుంది. మనం కలిసి ఆత్మనిర్భర్ విక్షిత్ భారత్‌ను నిర్మిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.మేక్ ఇన్ ఇండియా ప్రచారం వివిధ రంగాలలో ఎగుమతులను ఎలా పెంచింది. సామర్థ్యాలను సృష్టించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.దేశంలో స్టార్టప్‌ల సంఖ్య 2014లో 350 ఉండగా, 10 ఏళ్లలో స్టార్టప్ ఇండియా ప్రోగ్రామ్ కింద నమోదైన వాటి సంఖ్య 1.48 లక్షలకు పెరిగింది. టైర్ ఐఐ , టైర్ ఐఐఐ నగరాల నుండి వచ్చే స్టార్టప్‌లలో 45 శాతం వాటాను 2014 నుండి మంజూరు చేసిన 1 కోటి పేటెంట్లపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. దేశంలో స్టార్టప్ ప్రారంభించిన ప్రతి గంటకు 15 లక్షల ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. ఎంఎస్ఎంఈ లకు సంబంధించి, ఉద్యమ్ పోర్టల్‌లో 1.85 కోట్ల మహిళా యాజమాన్యంలోని ఎంటర్‌ప్రైజెస్‌తో సహా 4.91 కోట్లకు పైగా నమోదిత ఎంఎస్ఎంఈ లు కొనసాగుతున్నాయి. నమోదిత యూనిట్లు 21.17 కోట్ల ఉద్యోగాలను సృష్టించాయి. 2022-23లో భారతదేశ జీడీపీ కి 30.1 శాతం అందించాయి.బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, కొత్త విమానాశ్రయాలు, స్మార్ట్ సిటీలు, రోడ్డు, రైలు నెట్‌వర్క్‌ల విస్తరణతో సహా అనేక పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మేక్ ఇన్ ఇండియాతో ప్రారంభమైనవే.. ఇది లాజిస్టిక్స్ సమస్యలను పరిష్కరించడమే కాకుండా పారిశ్రామిక యూనిట్లకు మద్దతునిచ్చింది.మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం

# నా మతం మానవత్వం.. ఇదే రాసుకోండి

- మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు చూస్తున్నారని.. నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ నేతలకు నోటీసులిచ్చి అడ్డుకున్నారు. దర్శనానికి వెళ్తుంటే అడ్డుకోవడం దేశంలో ఇదే మొదటిసారి. దర్శనానికి వెళ్తామంటే అరెస్ట్ చేస్తామంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బీజేపీ నేతలను తిరుపతికి రప్పించారు. బీజేపీ అగ్రనాయకత్వానికి ఈ విషయం తెలుసా? అని వైయస్ జగన్ ప్రశ్నించారు. నేను తిరుమలకు వెళ్తానంటే వేలాది మంది పోలీసులను మోహరించారు. లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు.

### లడ్డూ విశిష్టతను దెబ్బ తీసింది నువ్వు కాదా?

లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు. రాజకీయ దుర్బుద్ధితోనే లడ్డూ విశిష్టతను దెబ్బ తీశారు. జంతువుల కొవ్వు కలిపినట్లు దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టాడు. ఆరు నెలకొకసారి నెయ్యి కొనుగోలు టెండర్లు జరుగుతాయి. ఎల్1 ఎవరొచ్చారో వారికే టెండర్లు ఇస్తారు. దశాబ్దాలుగా ఈ ప్రక్రియనే జరుగుతూ ఉంది. ప్రతి ట్యాంకర్ ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్ తేవాలి. ట్యాంకర్ వచ్చాక కూడా టీటీడీ 3 టెస్టులు చేస్తుంది. ఒక్క టెస్ట్ ఫెయిల్ అయినా ట్యాంకర్‌ను వెనక్కి పంపుతారు. బాబు హయాంలో కూడా 15 సార్లు ట్యాంకర్లను వెనక్కి పంపారు. మా హయాంలో కూడా 18 సార్లు వెనక్కి పంపాం. తిరుమలలో ఇంత గొప్ప వ్యవస్థ ఉందని వైయస్ జగన్ వివరించారు.

### టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్

జూలై 6, 12 తేదీల్లో నాలుగు ట్యాంకర్లు వచ్చాయి. ఆ నాలుగు ట్యాంకర్లు టెస్టులు ఫెయిల్ అయ్యాయి. టెస్టులు ఫెయిల్ అయిన 4 ట్యాంకర్లను వెనక్కి పంపారు. టెస్ట్‌లు ఫెయిల్ అయితే మైసూర్ ల్యాబ్‌కు పంపుతారు.. కానీ మొదటిసారిగా ఈ శాంపిల్స్‌ను గుజరాత్‌కు పంపారు. ట్యాంకర్లను వెనక్కి పంపి సదరు కంపెనీకి నోటీసులు ఇచ్చారు. 2 నెలల తర్వాత చంద్రబాబు యానిమల్ ఫ్యాట్ కలిసిందన్నారు. ఆ మరుసటి రోజే టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్‌ను బయటపెట్టారు." అని వైయస్ జగన్ చెప్పారు.

### కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు

కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు. ఈ నెల 22న ఈవో ఇచ్చిన నివేదికలో కూడా ట్యాంకర్ల వెనక్కి పంపినట్లు ఉంది. అయిన సరే బాబు కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు చెప్పారు. అబద్ధాలతో చంద్రబాబు తిరుమల ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?రాజకీయ స్వార్థం కోసం లడ్డూ ప్రతిష్టను దిగజారుస్తున్నావ్" అంటూ వైయస్ జగన్ మండిపడ్డారు.

### అన్ని మతాలను గౌరవిస్తా

చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తా. నా మతం ఏమిటని అడుగుతున్నారు. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి. ఎన్డీఏ కూటమిలోని బాబు లడ్డూను విశిష్టతను కించపరుస్తుంటే బీజేపీ ఎందుకు ప్రశ్నించడం లేదు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దుర్మార్గం. చంద్రబాబు చెప్పు చేతల్లో ఉండే అధికారులతో సిట్ వేశారు. రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని వాడుకుంటున్నారు. అని వైయస్ జగన్ దుయ్యబట్టారు.

### ఇది ధర్మమేనా?

రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఆరోపణలు చేశారు. దగ్గరుండి కావాలని అబద్ధాలు చెప్పించి అనుమాన బీజాలు నాటారన్నారు. ప్రసాదం తినేవారిలో అనుమానాలు కలిగిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయ స్వార్థం కోసం స్వామివారి విశిష్టతను దెబ్బతీస్తున్నారన్నారు. యానిమల్ ఫ్యాట్‌తో ప్రసాదాన్ని తయారు చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఇది ధర్మమేనా అంటూ ప్రశ్నించారు. రోజుకో అబద్ధాన్ని ప్రమోట్ చేస్తున్నారన్నారు. 2015-108 వరకు చంద్రబాబు హయాంలో నందిని డెయిరీ బ్రాండ్‌ను ఎందుకు వాడలేదని ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో కూడా నందిని డెయిరీ సంస్థ అప్పుడప్పుడు టెండర్లలో పాల్గొందని తెలిపారు. 2015-19 మధ్య ఏ రేటు నెయ్యిని కొన్నారని ఆయన ప్రశ్నలు గుప్పించారు.

### డైవర్ట్ పాలిటిక్స్

అప్పటి నుంచి ఇప్పటివరకు అవే డెయిరీలు, అవే ధరలు, అదే నెయ్యి అని ఆయన తెలిపారు. ఉన్న రేటు రూ.320 అయినప్పుడు కొంటే తప్పేంటని పేర్కొన్నారు. మీ హయాంలో కూడా ఇదే రేటుకు నెయ్యి కొన్నారన్నారు. నెయ్యి రేట్లు పెంచి హెరిటేజ్‌కు లాభం చేకూర్చాలని చంద్రబాబు అనుకున్నారని జగన్ ఆరోపించారు. తప్పులను జనం నిలదీయడంతో చంద్రబాబు టాపిక్ డైవర్ట్ చేశారు. నా కులం, నా మతం ఏంటో ప్రజలకు తెలియదా అంటూ జగన్ అన్నారు. గతంలో తన తండ్రి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారని.. నేను ఆయన కొడుకునే కదా అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పాదయాత్ర ముగిశాక కూడా స్వామివారిని దర్శించుకున్నానని వైయస్ జగన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అప్పుడు ప్రభుత్వం నడుపుతుంది చంద్రబాబే కదా అంటూ వెల్లడించారు. తిరుమలకు వెళ్లకూడదని ఇప్పుడు నోటీసులు పంపుతున్నారని తెలిపారు.

### ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా..

ఒక సీఎంగా ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వ్యక్తిని తిరుమలకు వెళ్లకూడదని అంటారా అంటూ జగన్ ప్రశ్నించారు. మతం ఏంటని ప్రశ్నిస్తారా అంటూ మండిపడ్డారు. ఇంట్లో తాను బైబిల్ చదువుతానని.. బయటకు వెళ్తే హిందూ, ఇస్లాం, సిక్కు మతాలను గౌరవిస్తానన్నారు. తన మతం మానవత్వమని జగన్ పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండన్నారు. సెక్యులర్ అనే పదానికి అర్థం తెలుసా అంటూ ఆయన ప్రశ్నించారు. గుడికి వెళ్లాలని అనుకుంటే ఏ మతం అని అడుగుతున్నారన్నారు. ఒక మాజీ సీఎంకే ఈ పరిస్థితి ఎదురైతే.. దళితుల పరిస్థితి ఏంటన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. హిందూయిజానికి మేమే ప్రతినిధులమని బీజేపీ చెప్పుకుంటుందన్నారు. కూటమిలోని వ్యక్తి తిరుమలను, లడ్డూపై తప్పుడు ప్రచారం చేస్తుంటే బీజేపీ ఎందుకు మందలించట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబును మీరెందుకు వెనకేసుకొస్తున్నారని.. ఇదే హిందుత్వమని ప్రశ్నలు గుప్పించారు. చెడు చేసే వారిని మంచి హిందువుగా గుర్తించనని వైయస్ జగన్ పేర్కొన్నారు. రేపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- మొదటి పేజీ తరువాయి

మాట అవాస్తవమని చెప్పాడు. 'ఢీ' షో ద్వారా పరిచయమైనట్లు చెప్పాడు. పెళ్లి చేసుకోవాలని తనను చాలాసార్లు అడిగిందని, తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పాడు.

బాధితురాలి తీరుతో తాను పడిన బాధలను దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలీసులకు చెప్పాడు. ఆమెను పిలిచి కూడా సుకుమార్ మాట్లాడినట్లు చెప్పాడు. తనపై కుట్ర జరిగిందని జానీ మాస్టర్ పోలీసులకు చెప్పాడు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ కేసులో ఇరికించినట్లు చెప్పాడు.

# సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!

- మొదటి పేజీ తరువాయి

మరింత బలోపేతం చేసుకుంటున్న క్రమంలో జరిగిన ఈ పరిణామం ఆ దేశానికి కాస్త ఇబ్బందిపెట్టేదేనని ఆయన వ్యాఖ్యానించారు.అమెరికా రక్షణశాఖకు చెందిన మరో సీనియర్ అధికారి మాట్లాడుతూ.. చైనాకు చెందిన సరికొత్త న్యూక్లియర్-పవర్డ్ అటాక్ సబ్‌మెరైన్ మే-జూన్ మధ్య కాలంలో మునిగిపోయిందని చెప్పారు. చైనా జలాంతర్గామి మునిగిపోవడానికి కారణమేమిటి, ఆ సమయంలో అణు ఇంధనం ఉందా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదని ఆయన వివరించారు.శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేశారు. జలాంతర్గామి మునిగిపోవడంతో పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) అంతర్గత జవాబుదారీతనం, రక్షణ పరిశ్రమ పర్యవేక్షణపై లోతైన ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు. చైనా చాలా కాలంగా అవినీతితో బాధపడుతోందని ఆయన ప్రస్తావించారు. జలాంతర్గామి మునిగిపోయిన విషయాన్ని పీఎల్ఏ రహస్యంగా దాచిపెట్టడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించారు.కాగా జలాంతర్గామి మునిగిపోవడంపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు. "మీరు చెబుతున్న అంశం గురించి మాకు తెలియదు. చెప్పడానికి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు" అని ప్రతినిధి స్పష్టం చేశారు.

కాగా 370 నౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉన్న దేశంగా చైనా కొనసాగుతోంది. కొత్త తరం అణ్వాయుధ జలాంతర్గాములను ఉత్పత్తి చేసుకోవడంపై ఆ దేశం దృష్టిసారించింది.

# న్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- మొదటి పేజీ తరువాయి

వచ్చే ఇతర మతాల వారి కోసం బోర్డులు ఏర్పాటు చేయనుంది. అన్యమతస్తులు తిరుమల వచ్చినప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఆ బోర్డుల్లో పొందుపరచనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్ వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు ఇప్పటికే ట్వీట్ చేసిన నేపథ్యంలో... టీటీడీ బోర్డుల ఏర్పాటు నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- మొదటి పేజీ తరువాయి

అందరూ క్రైస్తవులేనని చెప్పారు. జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, భారతి తండ్రి అంత్యక్రియలు క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగాయని చెప్పారు. వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని అన్నారు. జగన్ క్రిస్టియన్ కాకపోతే అక్కడున్న శిలువను తొలగించాలని చెప్పారు. క్రైస్తవులను కూడా జగన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐకి ఇచ్చిన అఫిడవిట్ లో జగన్ తనను క్రిస్టియన్ గానే చెప్పుకున్నాడని తెలిపారు. జగన్ ఏదో ఒక మతంలో మాత్రమే ఉండాలని ఆనం అన్నారు. జగన్ హిందువయితే... తల్లి, భార్య, కూతుళ్లతో కలిసి తిరుమలకు రావాలని... స్వామివారికి జగన్ తలనీలాలు సమర్పించాలని చెప్పారు. జగన్ కుటుంబమంతా దొంగలేనని అన్నారు. సోనియాగాంధీ, అబ్దుల్ కలాం వంటి గొప్ప వాళ్లు తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ పై సంతకాలు చేశారని... నువ్వు వాళ్ల కంటే గొప్పవాడివా? అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనని అన్నారు.

ఇదే సమయంలో వైవీ సుబ్బారెడ్డి, పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఆనం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒరేయ్ సుబ్బిగా నువ్వు గురుస్వామివా? అని ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు వైవీ సుబ్బారెడ్డి పింక్ డైమండ్ కేసును విత్ డ్రా చేసుకోవాలనుకున్నాడని... అయితే కోర్టు అంగీకరించలేదని చెప్పారు. పొన్నవోలు కనపర్తిపాడులో పందులు మేపేవాడని... అందుకే పంది కొవ్వు ధరలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు.

# జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- మొదటి పేజీ తరువాయి

లేఖ రాశానని షర్మిల తెలిపారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని సీజేఐని కోరామని చెప్పారు. తిరుమల డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందని... ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. రేపు ఉదయం తొమ్మిది గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కారా నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

# ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారని అన్నారు.భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నానని అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. 'ఓం నమో! శ్రీ వెంకటేశాయ నమః' అని ట్వీట్ చేశారు.మరోవైపు, జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. కాసేపట్లో ఆయన మీడియా ముందుకు రానున్నారు.

# కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది

- మొదటి పేజీ తరువాయి

తేలిందని తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. కేరళలో ఇది రెండో కేసు. భారత దేశంలో మాత్రం ఇది మూడో కేసు. సెప్టెంబర్ 9న తొలి మంకీ పాక్స్ కేసు నమోదయింది. అంతకుముందు, సెప్టెంబర్ 18న యూఏఈ నుంచి మలప్పురానికి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్య శాఖ ధృవీకరించింది.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే... 122 దేశాల్లో 99,518 మంకీ పాక్స్ కేసులు నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మంకీ పాక్స్ ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తిస్తుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించారు.ఈ నేపథ్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మన దేశంలో పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

# రాజన్న దొరకు "జరజాపు గుడ్ బై"



- మాట తప్పిన "దొర"
- సాలూరు మున్సిపల్ వైసీపీ వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు జనసేనలో చేరిక
- సాలూరులో మూడు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పుతున్న "జరజాపు"
- ఇక సాలూరు వైసిపికి గడ్డు కాలమే
- నమ్మించి హ్యాండిచ్చిన వైసీపీ
- సగం కాలం మున్సిపల్ పాలన ఒప్పందం గాలిలో

**సాలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఏపీ మాజీ మంత్రి రాజన్న దొరకు గట్టి దబ్బే దగిలింది. సాలూరు రాజకీయాల్లో జరజాపు ఓ...బ్రాండ్. అవినీతి మరక లేని కుటుంబ చరిత్ర. అందరూ వీరిని మోసం చేసే వారే కానీ.... వీరు ఒకరిని మోసం చేశారు అన్న వినికిడి ఏపీ రాజకీయ చరిత్రలో లేదు. గత ముప్పై ఏళ్లుగా సాలూరు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న కుటుంబం ఉంది అంటే అది జరజాపు కుటుంబం. గత సాలూరు మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు ఎంతో కష్ట పడిన కుటుంబం వీరిది. ఎన్నికలు... గెలుపు అనంతరం సాలూరు మున్సిపల్ పాలనలో సగం కాలం పువ్వల... మిగతా సగం కాలం జరజాపుకు అని అప్పటి సాలూరు ఎమ్మెల్యే, జిల్లా ,రాష్ట్ర వైసీపీ పెద్దలు నిర్ణయించారు. సాలూరు మున్సిపల్ కాలం సగం ముగిసినా అప్పటి స్థానిక ఎమ్మెల్యే దొర, జిల్లా, రాష్ట్ర వైసీపీ నాయకులు గతంలో అనుకున్న మాట తప్పారు. దీంతో విసిగి...వేసాగి... జరజాపు కుటుంబం శుక్రవారం వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు.

సాలూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ జరజాపు ఈశ్వర్ రావు,
వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిబాబు, వైసీపీ కౌన్సిలర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రాపాక మన్మధరావు, వైసీపీ కౌన్సిలర్ పప్పల లక్ష్మణరావు, వైసీపీ కౌన్సిలర్ జరజపు నీలిమ, వైసీపీ కౌన్సిలర్ లింగాల దుర్గ,
వైసీపీ కౌన్సిలర్ గొల్లపల్లి వరప్రసాద్,
వైసీపీ యువ నేత జరజాపు దిలీప్, వైసీపీ వార్డ్ ఇంచార్జీ వంగపండు వెంకటేష్, జరజాపు వాసు, తదితర పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు వైసీపీ వీడి జనసేనలో చేరారు.

ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పెంట తిరుపతి రావు, మద్రపు సురేష్, గురనా అయ్యాలు, విసనగిరి శ్రీనివాసరావు, కాశీ నాయుడు, తిరుపతి నాయుడు, లీగల్ సెల్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# దామనపల్లి పంచాయతీలో జనసేన పార్టీ విస్తరణకై సమావేశం

**అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక సభ్యులు గొర్లె వీర వెంకట్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి లో జనసేన పార్టీ నాయకులు అరకు పార్లమెంట్ జనసేన పార్టీ కార్యనిర్వాహక సభ్యులు గొర్లె వీర వెంకట్ స్థానిక జనసేన పార్టీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. గ్రామాలలో క్రింది స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుండే క్యాడర్ తో కసరత్తు మొదలుపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామనపల్లి గ్రామ పెద్ద పల్లం నాయుడు, కుందేరి నాగరాజు, జనసేన నాయకులు మాదల సతీష్, మాతే సోమరాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు "స్వాభిమాన్" వినతుల స్వీకరణ





- ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగించు కోవాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**
దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి తో కలసి వినతులు స్వీకరించారు. స్వాభి మాన్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి 41 వినతులు వచ్చాయి. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) నిర్వహించడం జరుగుతుందన్నారు.దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని చెప్పారు. వారు ఆర్టీసీ బస్సుల్లో సులువుగా ప్రయాణించేందుకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
దరఖాస్తులు వివరములు,1) ఎచ్చెర్ల మండలం, ఫరీద్ పేట గ్రామానికి చెందిన సువారి రవిబాబు తనకు వికలాంగుల పెన్షన్ రావడం లేదని, అంత్యోదయ కార్డు, మూడు చక్రాల వాహనం, తన తల్లికి విడో పెన్షన్ మంజూరు చేయవల సిందిగా కోరుతూ దరఖాస్తు అందజేసారు.
2) లావేరు మండలం లావేరుకు చెందిన బారుకుల అప్పన్న సదరన్ ఐడి నెంబర్ డిలీట్ చేసి కొత్త సర్టిఫికెట్ మంజూరు చేయవలసిన దిగా కోరుతూ దరఖాస్తు అందజేసారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ దివ్యాంగులకు చేపట్టిన జాబ్ మేళాలో ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో డి.పి.ఓ వెంకట్వేశ్వర్ రావు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, ఆర్.అండ్. బి ఎస్ ఇ జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి, రిమ్స్ సూపరిం టెండెంట్ డా.షకీలా, డిసిహెచ్ఎస్ డా. కళ్యాణ్ బాబు, బి.సి కార్పొరేషన్ ఈడి గడ్డెమ్మ, డిఎస్పి వివేకానంద రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు, బ్లైండ్ సంఘాల సభ్యులు తదితరులు హాజరయ్యారు.





# రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్



**పాయకరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 28.**పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ల నియామకంలో కేంద్ర ప్రభుత్వం పలు కమిటీలను ప్రకటించిన నేపథ్యంలో రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం.రమేశ్ గారిని నియమిస్తూ గురువారం పార్లమెంట్ సెక్రటేరియట్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై సీ.ఎం రమేష్ గారు స్పందిస్తూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ల నియామకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత లభించింది అని కీలకమైన రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా మరియు ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా తనను నియమించినందుకుగాను గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి మరియు గౌరవ స్పీకర్ ఓం బిర్లా గారికి,అమిత్ షా గారికి, జేపీ నడ్డా గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తనను నమ్మి గురుతరమైన బాధ్యతలు అప్పగిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తున్నందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.అదేవిధంగా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తప్పి పోయిన 05 సంవత్సరాల బాలిక

**తల్లితండ్రుల వద్దకు చేర్చిన నగర పోలీసులు**

**దువ్వాడ పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ ను అభినందించిన డా.శంఖబ్రత బాగ్చి**



**విశాఖ క్రైమ్, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**ఇంటి నుండి తప్పి పోయిన 05 సంవత్సరాల బాలికను తిరిగి వారి తల్లితండ్రుల వద్దకు చేర్చిన నగర పోలీసులు,శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో వడ్లపూడి హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద సుమారు 05 సంవత్సరాల వయస్సు గల బాలిక తన ఇంటి నుండి తప్పి పోయి వీధిలో తిరుగుతూ ఏడుస్తూ ఉంటే అదే ప్రాంతంలో నివసిస్తున్న సత్యన్నారాయణ అను వ్యక్తి తన చెల్లెలి తో పాటుగా సదరు బాలిక ను చేరదీసి, చుట్టు ప్రక్కల ఎంత వెదికినా ఆమె తల్లిదండ్రులు, బంధువులు దొరక్కపోవడంతో అతను పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం 100 కు ఫోన్ చేశారు.సమాచా రం అందుకున్న తక్షణం కంట్రోల్ రూమ్ సిబ్బంది సదరు సమాచారము ను సంబంధిత దువ్వాడ పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ కానిస్టేబుల్ కే.ఉమా మహేశ్వర రావు మరియు కే.గోవింద కు తెలియపరచగా తక్షణం స్పందించి ఆ బాలికను తీసుకుని చుట్టుపక్కల ప్రాంతాలు అన్నీ విస్తృతంగా తిరుగుతూ, అన్ని చోట్లా విచారించగా, సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న గణేష్ నగర్లో సదరు బాలిక తల్లిదండ్రులను గుర్తించారు , విచారణ జరిపిన అనంతరం బాలికను ఆమె తల్లి కి అప్పగించారు. తప్పిపోయిన తన కూతురును అప్పగించిన నగర పోలీసులకు బాలిక తల్లి తన ధన్యవాదాలు తెలిపారు, తప్పిపోయిన బాలికను గుర్తించి సహాయం అందించిన నగర పౌరుడు సత్యన్నారాయణని కొనియాడిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. తక్షణ సమాచారం అందించిన కంట్రోల్ రూమ్ సిబ్బందికి, శ్రమించి బాలికను తల్లితండ్రుల వద్దకు చేర్చిన దువ్వాడ పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ ను అభినందించారు.

# కర్రిముఖిపుట్టులో పోషక ఆహార అవశ్యకతపై అవగాహన కార్యక్రమం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 27.**పౌష్టికాహార మాసోత్సవాలు భాగంగా మండలంలో గల కరిముఖిపుట్టు పంచాయితీ అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహార అవశ్యకత పై గర్భిణి బాలింత చిన్నారులకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వరహాలమ్మ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అంతకు ముందు పౌష్టికాహార మాసోత్సవాలు సందర్భంగా పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు మూడు నెలల తరువాత నుండి తీసుకోవలసిన పోషక ఆహారంపై, మూడేళ్ల లోపు పిల్లలు తీసుకోవలసిన పోషక ఆహారంపై పలు సూచనలు సలహాలు ఆమె అందించారు. అంగన్వాడి కేంద్రంలో గల గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. వయసుకు తగ్గట్టు పిల్లల ఎత్తు, బరువు ఉండాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త విధిగా బరువు ఎత్తు కొలతలు తీసి రికార్డులలో నమోదు చేయాలని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సమరెడ్డి రాజేశ్వరి, గ్రామ సచివాలయ కార్యదర్శి డి వరలక్ష్మి, వైసీపీ నేత అర్జున్ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న "మణ్యా జనసేన"





**సాలూరు మున్సిపల్ వైసీపీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు జనసేనలో చేరిక**

**సాలూరులో మూడు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పుతున్న "జరజాపు"**

**ఇక సాలూరు వైసిపికి గడ్డు కాలమే**

**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27**
పార్వతిపురం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ఆదాడ మోహన్ రావు అధ్యక్షతన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మి రెడ్డి శివ శంకర్ సమక్షంలో శుక్రవారం వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. వీరికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మి రెడ్డి శివశంకర్ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.
సాలూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ జరజాపు ఈశ్వర్ రావు,
వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిబాబు, వైసీపీ కౌన్సిలర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రాపాక మన్మధరావు, వైసీపీ కౌన్సిలర్ పప్పల లక్ష్మణరావు, వైసీపీ కౌన్సిలర్ జరజపు నీలిమ, వైసీపీ కౌన్సిలర్ లింగాల దుర్గ,వైసీపీ కౌన్సిలర్ గొల్లపల్లి వరప్రసాద్,
వైసీపీ యువ నేత జరజాపు దిలీప్, వైసీపీ వార్డ్ ఇంచార్జీ వంగపండు వెంకటేష్, జరజాపు వాసు, తదితర పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు వైసీపీ వీడి జనసేనలో చేరారు.

ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పెంట తిరుపతి రావు, మద్రపు సురేష్, గురనా అయ్యాలు, విసనగిరి శ్రీనివాసరావు, కాశీ నాయుడు, తిరుపతి నాయుడు, లీగల్ సెల్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.



## టీచర్లు లేక ఏడు పాఠశాలలు మూసివేత

- ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిపోయిన ఏకోపాధ్యాయులు
- విద్యకు దూరమైన గిరిజన బాలలు





**గూడెంకొత్తవీధి/పెన్ పవర్,సెప్టెంబరు 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో
ఉపాధ్యాయులు లేక ఏడు పాఠశాలలు మూతపడ్డాయి. దీంతో మూడు వారాలుగా గిరిజన బాలలు చదువుకు దూరమయ్యారు. మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు కావడం లేదు.ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయిన విషయం ఎంఈవోకు కూడా తెలియకపోవడం గమనార్హం. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జి.అగ్రహారం,వాడమామిడి, కొమ్ములవాడ, పేట్రాయి, తడకపల్లి, తూరుమామిడి, గుడివాడ గ్రామాల్లోని గిరిజన సంక్షేమశాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు పనిచేస్తున్నారు.ఒక్కొక్క పాఠశాలలో 25 నుంచి 35 మంది విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయితే మూడు వారాల క్రితం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పొరుగు గ్రామాలకు బదిలీ చేసుకొని వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని వారు విద్యార్థులు, గ్రామస్థులకు కూడా చెప్పలేదు. దీంతో ప్రతి రోజూ విద్యార్థులు పాఠ శాలలకు వచ్చి ఉపాధ్యాయుల కోసం ఎదురుచూస్తున్నారు. మధ్యాహ్న భోజన ప థకం కూడా అమలు కావడం లేదు. పాఠశాలలకు ఉపాధ్యాయులు ఎందుకు రావడంలేదని తల్లిదండ్రులు ఆరా తీయగా ఉపాధ్యాయులు పొరుగు గ్రామాల్లోని పాఠశాలలకు బదిలీపై వెళ్లినట్టు తెలిసింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలల వద్ద ఆందోళన చేశారు. బదిలీల్లో ఉపాధ్యాయులకు మినహాయింపు ఉన్నప్పటికి గిరిజన సంక్షేమశాఖ విద్యాశాఖాధికారులు ఏ విధంగా బదిలీ చేశారని వారు ప్రశ్నిస్తున్నారు.తక్షణమే పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన పునఃప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరు తున్నారు.ఈ విషయంపై స్థానిక ఎంఈవో టి.సత్యనారాయణకు వారు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీ అయినట్టు తమకు కూడా సమాచారం లేదన్నారు. పాఠశాలలు మూతపడిన విషయమై డీఈవోకి పిర్యాదు చేశామని,సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయులను నియమిస్తామని ఆయన తెలిపారు.

## ఐటీడీఏ పీఓ పర్యటన

ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులు పరిశీలన





**కురుపాం, పెన్ పవర్ సెప్టెంబరు 27:** ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ కురుపాం మరియు గుమ్మలక్ష్మీపురం మండలాలలో పర్యటించి ఏకలవ్య పాఠశాల నిర్మాణపనులు, గర్భిణీ హాస్టల్ లను తనిఖీచేసారు.

కురుపాంలో నిర్మాణంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల పనులను పరిశీలించి, మిగిలిన పనులను వెంటనే పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేయాలన్నారు.

గుమ్మలక్ష్మీపురం వైటిసి (గర్భిణీ స్త్రీల హాస్టల్)ని తనిఖీ చేసారు. హాస్టలులో గర్భిణీలకు అందిస్తున్న సేవలు గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, గిరిశిఖర గ్రామాలలో గల హైరిస్క్ కేసులను ముందుగానే గర్భిణీల హాస్టల్ కు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ప్రసవాలు నూరు శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

## ఎస్సీ కాలనీలో దోమతెరలు పంపిణీ.....



**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్ 27):** మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీలో దోమలు బెడద ఎక్కువగా ఉండడంతో శుక్రవారం దోమతెరలు పంపిణీ చేయడం జరిగిందని మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కరియడంతో దోమలు ఎక్కువగా ఉండడంతో వాటి నుంచి వచ్చే వ్యాధులకు గురికాకుండా ప్రభుత్వం దోమతెరలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అంతేకాకుండా దోమతెరలు ఏ విధంగా ఉపయోగించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,సచివాలయ సెక్రెటరీ రమేష్,టిడిపి నాయకులు సుర్ల నాగబాబు, పొడుగు రాజుబాబు,లోవరాజు, మామిడి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో పాపప్రక్షాళన దీక్ష





- పాల్గొన్న ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి

**కురుపాం పెంపవర్ సెప్టెంబర్ 27**
వేంకటేశ్వర స్వామి దేవాలయం తోటపల్లిలో జరిగిన పాప ప్రక్షాళన దీక్ష జనసేన పార్టీ సమన్వయ కర్త కద్రక మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు హాజరు అయ్యారు, జానసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ దీక్ష కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన పార్టీ పెద్దలకు కృత్షతలు తెలిపారు, అనంతరం వేంకటేశ్వర స్వామి ఆలయ మూలవిరాట్ కి జలాభిశేఖంతో జలసిద్ది చేసి శాస్త్రోక్తంగా పాపప్రక్షాళన పూజను వేద పండితులతో చేయించి ఈ పాపాన్ని ఇంతటితో విడిచిపోవాలని కూటమి ప్రభుత్వానికి పరిపాలనలో అలాంటి ఆటంకం లేకుండా పరిపాలన కొన సాగించాలని సాక్షాత్తు చిన తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామినీ ప్రార్థించారు, కార్యక్రమంలో కురూపాం నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి తొయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జనసేన నాయకులు వంశీ అనీల్ క్రాంతి కుమార్ (సర్పంచ్) శ్రీరాం,వారణాసి శివ, గొట్టపు శివ,దత్తి శంకర్,దత్తి నరేష్, దత్తి ఈశ్వర్, కి. సోమేశ్ సుధా, పల్లి శ్రీకాంత్, నీలం నాయుడు, రాజు,వెంకీ నాగేశ్వరరావు, సోమేశ్,డోళ్ల శివ,భవాని,శంకర్,కైలాసం కురుపాం నియోజకవర్గం అన్నీ మండలాల సీనియర్ నాయకులు నాయకులు జన సైనికులు వీర మహిళలు టీడీపీ నాయకులు అక్కెన.మధు గారు,పురుషోత్తం నాయుడు అంబటి ఎంపీటీసీ సింహచలం.అంబటి.రాంబాబు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు దేవస్థానం కమిటీ మరియు సిబ్బంది కమిటీ పరాజపాడు మల్లికార్జున స్వామి కొళాటం మరియు మంగళ వాయుధ్యాలుతో ఊరేగింపు నడుమ కొనసాగింది

## వైసిపి నూతన జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు అభినందనలు వెల్లువ..







**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు నీ నియమించడం పట్ల గురువారం పాడేరు క్యాంప్ కార్యాలయంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు ని జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించినందుకు జగన్మోహన్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియ చేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు నడుం బిగించిన ప్రభుత్వం





**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 26:**
ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 85వ వార్డు,పినమడక లో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న 85 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర , ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో 85 వార్డులో ఉన్న దీర్ఘకాలిక సమస్యలన్నీ ఒక ప్రణాళిక ప్రకారం ఎమ్మెల్యే గారు దృష్టిలో పెట్టి వార్డు ను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లపు ప్రసాద్ , కడవల రమణ, అండిబోయిన మంగరాజు ఉరికోటి బోయన్న, ఇల్లపు ఈశ్వరరావు,ఎలమంచిలి శ్రీను, నాగుబిల్లి లక్ష్మణ్, కోమటి కనకరాజు, మంత్రి అప్పారావు, కడవల శ్రీను, కొయ్య బోయన్న,సచివాలయం సిబ్బంది జీవీఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## మెట్టుగూడ జలపాతం సందర్శించిన కలెక్టర్





**సీతంపేట పెన్ పవర్ సెప్టెంబరు 27 :** సీతంపేట మండలం మెట్టుగూడ జలపాతాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా అడలి వ్యూ పాయింట్ ప్రారంభోత్సవం, పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొనుటకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ మెట్టుగూడ జలపాతాన్ని సందర్శించి అచ్చటి వాతావరణంను ఆస్వాదించారు. మెట్టుగూడ జలపాతం పర్యాటకంగా మంచి ప్రదేశం అని ఆయన అన్నారు. మంచి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పర్యాటక ప్రాంతాలు అందిస్తాయని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ గా టీవీ ఎల్.రాజు.....



**నాతవరం పెన్ పవర్ (సెప్టెంబర్ 27):** నాతవరం మండల డిప్యూటీ తహశీల్దార్ గా టీవీ ఎల్.రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతవరకు టీవీ ఎల్.రాజు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో డిప్యూటీ తాసిల్దార్గా పనిచేశారు. ఇటీవల బదిలీల్లో భాగంగా నాతవరం డిప్యూటీ తాసిల్దారిగా నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ సురేష్ పరవాడ బదిలీ అయ్యారు.

## దివ్యాంగులు, మహిళలకు జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరణ








**గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 26**
దివ్య కళామేల నందు దివ్యాంగులు మరియు ఉమెన్ కి కల్చర్ ఫౌండేషన్ అండ్ రైస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ ఫైర్ బ్రోచర్ను జిల్లా దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి , మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ సుబ్బిరెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు.

సెప్టెంబర్ 30వ తేదీన సోమవారము కల్చర్ ఫౌండేషన్ ఆఫీస్, గొడ్డివానిపాలెం, పెదగంట్యాడ నందు ఉమ్మడివిశాఖపట్నంలో గల దివ్యాంగులకు మరియు మహిళలకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి కనీసం 10వ తరగతి పూర్తిచేసిన దివ్యాంగులు మరియు 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాలు వయసు కలిగి కనీసం 10 వ తరగతి పూర్తి చేసిన మహిళలు ఈ జాబు మేళాలో ప్రత్యక్షంగా హాజరు కావచ్చునని న కల్చర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పేర్ల అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వికలాంగుల ఐటిఐ ప్రిన్సిపాల్ భాస్కర రావు , ఎ యు ప్రొఫెసర్ , కల్చర్ ఫౌండేషన్ ట్రైనర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ సమావేశం







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** విశాఖపట్నంలోని హొటల్ నోవాటెల్‌లో రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కెమికల్స్ %ః% పెట్రోకెమికల్స్ విభాగం మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ %ః% ఇండస్ట్రీ ఈ పరిశ్రమ సమావేశాన్ని నిర్వహించింది. 2024 అక్టోబరు 17 నుండి 19 వరకు ముంబైలో జరగనున్న ఇండియా కెమ్ – 2024 కోసం అవగాహన క ల్పించడం మరియు పాల్గొనడాన్ని ఆహ్వానిం చడం కోసం ఇండస్ట్రీయల్ మీట్ ఏర్పాటుచే యడం జరిగింది.మిస్టర్ అమిత్ మాలిక్, ఎఫ్ ఐ సి సి ఐ ఏపీ సభ్యులు మరియు అదానీ గంగ వరం పోర్ట్, సీ.ఈఓ. ఈ సమావేశాన్ని స్వాగ తించారు. రసాయనాలు మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయనే వాస్తవాన్ని మరియు ఈ రంగం జీడిపి మరియు ఉపాధికి గణనీయమైన సహకారాన్ని ఎలా అందించగలదన్న వివరాలను తెలియజేసారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు %ః% వాణిజ్య శాఖ కార్యదర్శి డా. ఎన్.యువరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పొడవైన తీరప్రాంతంతో పాటు దిగుమతి మరియు ఎగుమతిలో ముఖ్యమైన పాత్ర పోషించగల 6 ఓడరేవులు, 3 పారిశ్రామిక కారిడార్లు, భారీ ల్యాండ్ బ్యాంక్ గురించి వివరించారు. ఏపీ గుండా 900 కిలోమీటర్ల జాతీయ రహదారి, మంచి రైల్వే నెట్‌వర్క్ కూడా ఉందని అన్నారు.పిసిపిఐఆర్ టేకాఫ్ చేయడానికి మరియు మొత్తం ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఎం.ఎస్.ఎం.ఈ.రంగానికి ప్రత్యేక పార్కులను రూపొందించడానికి తగిన యాంకర్ పెట్టుబడిదారుని గుర్తించడంలో సహాయం చేయవలసిందిగా ఆయన భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఏపీలో కెమికల్స్ %ః% పెట్రోకెమికల్స్ పరిశ్రమను అభివృద్ధి చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. విశాఖప ట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్ మాట్లా డుతూ ఏపీ –సహజ వనరులు, పెద్ద చమురు శుద్ధి కర్మాగారం ఉనికి, శక్తివంతమైన ఔషధ రంగం మరియు అర్హత కలిగిన యువత మరిరు యు శ్రామిక శక్తి యొక్క పెద్ద సమూహ లభ్యత గురించి ప్రస్తావించారు. యూ.ఎస్.ఏ మరియు ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం కొత్త ఔషధాల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయగల %=ఃణ% కోసం నిధులకు మెరుగైన ప్రాప్యతను అందించాల్సిన అవసరాన్ని కూడా ఆయన వివరించారు. ఇక్కడ వాణిజ్య ఉత్పత్తి కోసం ఒక ఔషధాన్ని క్లియర్ చేయడానికి 10 సం.ల వరకు పట్టవచ్చని, తక్షణ శ్రద్ధ అవసరమయ్యే మరో అంశం ఏమిటంటే, పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య, మానవులతో సహా అన్ని రకాల జీవితాలలో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికికి దారి తీస్తుందని అన్నారు. తత్ఫలితంగా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయ ని చెప్పారు. పరిశ్రమ ఆశించిన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమల అంచనాలకు తగ్గట్టుగా విద్య నాణ్య తను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇతర విమానాశ్ర యాల ద్వారా కార్గో రూటింగ్‌లో సమయం వృథా కాకుండా చూసేందుకు వైజాగ్‌లోని ఎయి ర్ కార్గో సౌకర్యాలు వేగవంతంగా ఉండాలని అన్నారు. భారత ప్రభుత్వ కెమికల్స్ %ః% పెట్రోకెమికల్స్ విభాగం సంయుక్త కార్యదర్శి దీపాంకర్ ఆరోన్ మాట్లాడుతూ రాబోయే ప్రదర్శన గురించి వివరించారు. సాంకేతికత బదిలీ అయినా లేదా తయారీ అయినా అందుబాటులో ఉండే అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని, అందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు.2029 నాటికి %ఖుణ% 300 బిలియన్లు, 2040 నాటికి 1 ట్రిలిటన్ వరకు పరిశ్రమ వృద్ధి చెందుతుందని భారత ప్రభుత్వ రసాయనాలు %ః% పెట్రోకెమికల్స్ విభాగం కార్య%ఎ%దర్శి నివేదిత శుక్లా వర్మ తెలిపారు. గణనీయమైన సంఖ్యలో రసాయనాలు మరియు యంత్రాలు ఇప్పటికీ దిగుమతి అవుతున్నందున, విస్తృత పరిధి ఉందను ఆమె అభిప్రాయపడ్డారు. స్వదేశీకరణ కోసం మరియు ఇది కూడా "ఆత్మ నిర్భర్" కు అనుగుణంగా ఉంటుందని అన్నారు..ఏపీ, గుజరాత్, ఒడిశా లోని 3 పి.సి.పి.ఐ.ఆర్.లు 3.7 లక్షల మందికి ఉపాధి అవకాశాలతో రూ. 2.5 లక్షల కోట్ల వరకు పెట్టుబడులను ఆకర్షించగలవని నీతి అయోగ్ అంచనా వేసిందని ఆమె పేర్కొన్నారు. ఏపీలో %జఖూజు% యొక్క మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి మరియు ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిష్కరించడంలో, దానిని ఎలా ప్రాసెస్ చేయాలనే విషయంలో ఏపీ ప్రభుత్వా నికి పూర్తి మద్దతునిచ్చేందుకు భారత ప్రభుత్వం అనుకూలంగా ఆలోచిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఇండియా కెమ్ 2024 ప్లాంట్ మరి యు మెషినరీపై ప్రత్యేక సెషన్‌ను కలిగి ఉంటుం ది కాబట్టి, పాల్గొనేవారిని పూర్తిగా ఉపయోగిం చుకోవాలని ఆమె కోరారు.

విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ %ః% ఇండస్ట్రీ ప్రెసిడెంట్ మరియు ఎస్.ఎం రీనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ స్వామి కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.






# మేథోమథన చర్చ

- పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై
- విశాఖలో ఛైర్ పర్సన్ వసుధా మిశ్ర అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ తొలి భేటీ
- వివిధ అంశాలపై సలహాలు ఇస్తూ.. అభిప్రాయా లను వెల్లడించిన సభ్యులు





**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, అనుసరించాల్సిన విధానాలపై, ప్రమాదాల అనంతరం చేపట్టా ల్సిన సహాయక చర్యలపై శు క్రవారం విశాఖ వేదికగా జరిగిన ఉన్నత స్థాయి (హై లెవెల్) కమిటీ తొలి భేటీలో మేథోమథన చర్చ జరి గింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, పర వాడ పారిశ్రామిక వాడలో ఇటీవల జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ఏర్పడిన కమిటీ తొలి సమావేశానికి అధ్యక్షత వహించిన ఛైర్ పర్సన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి వసుధా మిశ్ర వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా సాంకే తిక సహాయాన్ని తీసుకోవాల్సి ఉందని, ప్రపంచ స్థాయి ఉత్తమ విధానాలను అవలంభించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో సభ్యులు వివిధ అంశాలపై సలహాలు, సూచనలు అంద జేశారు. ప్రభుత్వానికి అందించాల్సిన నివేది కలో పొందుపరచాల్సిన అంశాలపై, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మిక శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, విశాఖప ట్టణం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయ్ కృష్ణన్, చెన్నై, తిరు పతి ఐఐటీల ప్రొఫెసర్లు, ఇతర సభ్యులు సల హాలు అందజేశారు. గతంలో జరిగిన అనుభ వాలను పంచుకున్నారు.

## నెలాఖరు లోగా ఈ పంట నమోదు చెయ్యాలి.

మండల వ్యవసాయాదికారిణి ఉమాదేవి.



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 27:** ప్రభుత్వం కల్పించే పంట రాయితీ పొందేందుకు ఈ నెల 30 వ తేది లోగా రైతులు తమ పంట నమోదు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి, ఎంపిఈఓ సిహెచ్ సతీష్ లు తెలిపారు. మండలంలోని మారుమూల నున్న బుధరాళ్ల పంచాయతీ శివారు కునుకూరు, నూకరాజుతోట, గరిమాండ తదితర గిరి గ్రామాల్లో శుక్రవారం ఏ ఓ ఉమాదేవి ఆధ్వర్యంలో ఎంపిఈఓ సతీష్ ఆధ్వర్యంలో ఆయా గిరిజన రైతులకు ఈ పంట మరియు ఈకేవైసి నమోదు నిర్వహించారు. ప్రభుత్వం కల్పించనున్న పంటలు భీమా (ఈ పంట –ఈ క్రాప్ నమోదు )లో భాగంగా పెంచిన గడువు ఈ నెల 30 వ తేది తో పూర్తి అవుతున్న నేపథ్యంలో పంట వేసిన ప్రతి రైతు సకాలంలో నమోదు చేస్తేనే భీమా వర్తిస్తుందని దీనిని రైతులంతా గమనించాలని ఏ ఓ ఉమాదేవి, ఎంపీఈ ఓ సతీష్ లు రైతులకు తెలియజేసారు. ఈ సందర్బంగా ఏ ఓ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు సుమారు 60శాతం రైతులు ఈ క్రాప్ నమోదు పూర్తి చేసినట్టు తెలిపారు. మిగిలిన రైతులు ఈ నెలాఖరు లోగా నమోదు పూర్తి చేసుకోవాలని ఏ ఓ ఉమాదేవి, ఎంపిఈ ఓ సతీష్ లు రైతులకు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి అభిమానులతో ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు :- పోతురాజు బాలయ్య జడ్పిటిసి



**చింతపల్లి సెప్టెంబర్ 27 పెన్ పవర్ :-** చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు 28 వ తేదీ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా గల ఆలయాల్లో పూజలు జరపాలనీ ఆదేశించి ఉన్నారు. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పార్టీ అధ్యక్షులు మత్యరాస విశ్వేశ్వరరాజు గారు ఆదేశించారు కావున

ఉదయం 8 గంటలకు చింతపల్లిలో గల ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించ ను .కావున ఎంపీపీ గారు, మండల అధ్యక్షులు, ఎంపిటిసి లు, కోప్సన్ సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులు వివిధ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## టిటిడి ఈవోతో పార్వతీపురం ఎమ్మెల్యే భేటీ

- కృషి ఫలించింది
- ఆలయ నిర్మాణానికి అనుమతి దక్కింది....: ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రయత్నంతో టీటీడీ దివ్య పుణ్యక్షేత్ర నిర్మాణానికి అడుగులు



**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఆ గ్రామస్తులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు ఎమ్మెల్యే విజయచంద్ర చేసిన కృషి ఫలించింది. ఏడు కొండల వాడ వెంకటేశ్వరుని ఆశీస్సులు తోడుకావడంతో ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమయింది. నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ్ చంద్ర మండలములోని పెద బొండపల్లి గ్రామానికి ఇచ్చిన హామీ టీటీడీ దివ్యక్షేత్రం పూర్తి చేస్తానన్న ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు ఎమ్మెల్యే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిశారు. ఆయన ఎంతో ఆదరంగా ఎమ్మెల్యే మాటలు విని ఆలయ నిర్మాణానికి తన పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆలయ నిర్మాణ భూమి పూజకు హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారు. తర్వాత ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి సంబంధించిన రికార్డులను టీటీడీ ఈవో శ్యామలరావుకి ఎమ్మెల్యే అందజేశారు ఆయన ఆలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలో ముహూర్తం ఖరారు చేయండి. మంత్రితో కలిసి వచ్చి నిర్మాణానికి భూమి పూజ చేద్దామని ఈవో తెలియజేయడంతో గ్రామస్తుల ఏళ్ల నాటి కల నెరవేరే రోజు దగ్గర పడిందని, అందుకు తన కృషి ఫలించేందుకు ఏడు కొండలవాడు ఆశీస్సులు ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామస్తులు, పెద్దలు నాయకులతో చర్చించి భూమి పూజకు ముహూర్తం ఖరారు చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.

## మావోయిస్ట్ ప్రభావిత డికే పట్నంలో మెడికల్ క్యాంపు





పార్వతీపురం లయిన్స్ క్లబ్, ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలో మెగా మెడికల్ క్యాంపు

**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27:** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం డికె పట్నం గ్రామ సచివాలయ ఆవరణంలో పార్వతీపురం లయిన్స్ క్లబ్, నేతృత్వంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పార్వతీపురం లో ప్రముఖ వైద్యులు, శ్రీకాకుళం రాజోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్వతీపురం లయిన్స్ అధ్యక్షులు బి.ఎన్.బి రావు మీడియా తో మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న నిరు పేద గిరిజన ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించడం జరిగిందని ఈ రోజు 650 మంది రోగులకు ఉచితంగా వైద్యం అందించడం జరిగిందని ఆయన అన్నారు. గుండె జబ్బులు, జనరల్ మెడిసిన్, చర్మ వ్యాధులు, ఎముకల వైద్యులు, ఆయుర్వేదం, కంటి వైద్యులు, స్త్రీల సమస్యలు, ఊపిరితిత్తుల వైద్యులు,గ్యాస్ట్రో వైద్యులు, ఎముకల వైద్యులు,ఆయుర్వేద వైద్యులు పాల్గొన్నారని , ఉచితంగా వైద్య సేవలు అందించి, షుమారు లక్ష రూపాయల పైచిలుకు మందుల కూడా ఉచితంగా పంపిణీ చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా గుండె జబ్బులకు సంబంధించి 2%ణ% ఎకో స్కేన్, ఇసిజి , షుగర్, మలేరియా వంటి అనేక పరీక్షలు ఉచితంగా చేసినట్లు తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథులుగా లయన్ సభ్యులు డాక్టర్ డి రామ్మోహన్ రావు, డాక్టర్ యాళ్ల వివేక్, కమిటీ ఛైర్మన్ డాక్టర్ వాసుదేవ రావు, కోఆర్డినేటర్ డాక్టర్ నల్ల దుర్గాప్రసాద్ , డాక్టర్ శ్రీరేఖ , డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి వాగ్దేవి , డెంటిస్ట్ పి వసంతకుమార్ పాల్గొని వైద్య సేవలు అందించారు.

రాగోలు జెమ్స్ హాస్పటల్ నుంచి వైద్యులువచ్చి , పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంచారు. మెడికల్ క్యాంపు కు వచ్చిన ప్రజలకు ఉచితంగా మందులతో పాటు ఆహారాన్ని అందించారు . అనంతరం డికె పట్నం గ్రామ సచివాలయ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయిన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ పసుమర్తి శివ ప్రసాద్, ట్రెజరర్ లయన్ బివిఎస్ నాయుడు, లయన్స్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ జెకెఎస్ సభ్యులు , %ణఖ% పట్టణం లో గల పెద్దలు, యువత పాల్గొని సేవలు అందించారు.

జిల్లా నాయకుడు గొట్టాపు వెంకటనాయుడు , పరిసర గ్రామాల నాయకులు, కార్యకర్తలు తమవంతు సహకారం అందించారు.



# వినూత్న నిరసన

- కల్తీ నాయకుడి కల్తీ ఆలోచనలు కల్తీ పనులను ఈ పాపులను క్షమించు వెంకన్న
- జగన్ రెడ్డి కల్తీ నాయకుడు అని టి.డి.పి మహిళలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 27. :**
జగన్ రెడ్డి పాలనలో తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీ చేసి కల్తీ నాయకుడిగా మిగిలి పోయారని టి.టి.డి మహిళలు పేర్కొన్నారు. జగన్ రెడ్డి చేసిన నిర్వాకంపై శుక్రవారం అల్లి పురం వెంకటేశ్వర స్వామి మెట్ట వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద తెలుగు మహిళలు వినూత్న నిరసన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురా లు అనంతలక్ష్మి మాట్లాడుతూ కల్తీ నాయకుడి కల్తీ ఆలోచనలు కల్తీ పనులను ఈ పాపులను క్షమించు వెంకన్న అని వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ప్రజల జీవితాలు , సహజ సంపదను, రాష్ట్ర భవిష్య త్తుని నాశనం చేసిందే కాక చివరకు కలియుగ దైవం తిరుమల వెంకన్న నీ కూడా వదలలేదు. ఇంత దుర్మార్గుడు ఈ రాష్ట్రానికి అవసరమా అందుకే కన్నతల్లి ,చెల్లి ఈ 420 జగన్ కి దండం పెట్టి వెళ్లిపోయారు . 30 సంవత్సరాలు అధికా రంలో ఉంటాము అన్నారు పట్టుకొని పది సంవత్సరాలు కూడా అధికారం లో లేకపోయా రు అని ఎద్దేవా చేశారు.జగన్ రెడ్డి డిక్లరేషన్ ఇచ్చిన తరువాతే తిరుమలకు రావాలని ఇవ్వకపోతే తన తప్పును ఒప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దైవానుగ్రహం ఉంది కాబట్టే చంద్రబాబు నాయుడు అంత పెద్ద ప్రమాదం నుంచి తిరుమల వెంకన్న చంద్రబా బుని రక్షించాడు అందుకే నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు అని అన్నారు. తమ్మినేని సీతారాం.వై వి సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ ఎందుకు దాఖలు చేశాడు. అంబటి రాంబాబు రాజకీయ లబ్ది కోసమే చంద్రబాబు నాయుడు చేస్తున్నారు సిబిఐ విచారణ చెయ్యొ చ్చు కదా అని అడిగారు. పొన్నవోలు పంది దేనిని దేనితో పోల్చాడు. తిరుపతి లడ్డుని అప విత్రం చేయడమే కాకుండా మాట్లాడుతున్న వారిని వెంకన్న బాబు క్షమించడని నిరసన తెలియజేశారు . అనంతరం తిరుపతి లడ్డు కల్తీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం జగన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక లేఖను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జికి జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గనగ ళ్ళ సత్య , దక్షిణ నియోజకవర్గం తెలుగు మహి ళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి అందజేశారు.
ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, ప్రమీల రావు, భాగ్య, భాగ్యలక్ష్మి, పుష్ప, దేవి, శోభ తదిత రులు పాల్గొన్నారు.

## యధావిధిగా విధుల్లోకి పిహెచ్ సీ వైద్యులు.



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 27:**
పది రోజులుగా సక్రమంగా వీధుల్లోకి రాని వైద్యాధికారులు శుక్రవారం నుండి తమ విధులకు యధావిధిగా హాజరై పి హెచ్ సీ ల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంతో పాటు మండల పరిధిలో, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని పి హెచ్ సీ లలో ప్రభుత్వ వైద్యులు శుక్రవారం నుండి హాజరై రోగులను పరీక్షలు చేస్తున్నట్టు వైద్య అధికారిణి మనోగ్న తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న వైద్యులకు నష్టం కలిగేలా (పి జి సీట్లు తగ్గే విధంగా )రాష్ట్ర ప్రభుత్వం జీ వో నెంబర్ -85 జీ వో ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.పిహెచ్ సీ ల్లో పనిచేసే వైద్యులు దానిని వ్యతిరేకిస్తూ తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన ఆ జీ వో ను వెనక్కి తీసుకోవాలంటూ శాంతియుతంగా నీరసనలు తెలియజేసారు. దింతో 26న విజయవాడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీ ఎం,మరియు వైద్య ఆరోగ్యశాఖమంత్రి తో వైద్యులంతా సంప్రదించినట్టు తెలిపారు.వారి చర్చాల్లో 85జీవో పై రద్దు కు సానుకూలంగా స్పందించినట్టు ఆమె తెలిపారు. 17నుండి 26 వరకు సమ్మె చేసిన తమంతా స్టేట్ వారిగా 27 నుండి తమ విధుల్లోకి చేరి యధావిధిగా డ్యూటీ చేస్తూ పెషేంట్స్ ను పరీక్షలు చేస్తున్నట్టు రాజేంద్రపాలెం పిహెచ్ సీ వైద్యాదికారిణి మనోగ్న తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 27 :** ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన మండలంలోని కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ముగ్గురు ఉపాధ్యాయులను శుక్రవారం కొమ్మిక ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల ఎ.కన్నారావు, వి.తలుపులు, ఎస్. శకుంతల ఇటీవల జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. వీరిలో ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, ఒకరు మండల స్థాయి అవార్డు అందుకున్నారు. కాగా వీరికి కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్. సంధ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ నేతల నారాయణరావు, అలాగే ఏపీటీఎఫ్ నుంచి మండల సెక్రెటరీ జి.సత్యనారాయణ అలాగే కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను కొనియాడారు. వారు మున్ముందు మరిన్ని ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# అడాలి వ్యూ పాయింట్ ప్రారంభం





ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

**సీతంపేట పెన్ పవర్ సెప్టెంబరు 27 :** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అడాలి వ్యూ పాయింట్‌ను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలసి ప్రారంభించారు. అడాలి వ్యూ పాయింట్ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాలలో ఒకటి. జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక ప్రాంతంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలోచించింది. సీతంపేట ఐటీడీఏ రూ.1.56 కోట్లతో అడాలి వ్యూ పాయింట్, కిచెన్ కమ్ బ్రేక్‌ఫాస్ట్ ఏరియా నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, రైలింగ్, పాత్ వే, నైట్ క్యాంపింగ్ ఏరియాకు లాన్ గ్రాస్ ఫ్లోరింగ్, ల్యాండ్‌స్కేపింగ్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది. కార్పెట్ గ్రాస్ మరియు ప్లాంట్‌లతో, వ్యూ పాయింట్‌కి బిటి రోడ్డు ఏర్పాటు చేసింది.
పార్వతీపురం మన్యం జిల్లాలో లోయలు, వాటర్ ఫాల్స్, కొండ శిఖరాలు మొదలైన అనేక సహజ సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. జిల్లా యంత్రాంగం పర్యాటకులను ఆకర్షించడానికి కొన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. వాటిలో గుమ్మలక్ష్మీపురం పాడు పార్క్ ఒకటి. సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వినోదాలకు ప్రసిద్ధి చెందింది. ఈ విధంగా అడాలి వ్యూ పాయింట్ అభివృద్ధి చేయడం జరిగింది. పర్యాటకులు ఆడాలి కొండపై ఉన్న సుందరమైన మనోహర దృశ్యాలు పర్యాటకులకు ఖచ్చితంగా ఆకర్శిస్తాయనడంలో సందేహం లేదు. 8.5 టీఎంసీల నీటి నిల్వ కోసం నిర్మించిన హిరమండలం రిజర్వాయర్ మరియు దాని పరిసరాలు ఈ ప్రదేశానికి ప్రధాన ఆకర్షణలు.
సీతంపేటలోని ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సాంప్రదాయ ఆహారాలు, గిరిజన వాయిద్యాలు, పర్యాటక ప్రదేశాల ఫోటోలు తదితర ప్రదర్శనలతో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాలను మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం శ్రద్ధ వహిస్తోందన్నారు. రూ.4 కోట్లతో ట్రైబల్ మ్యూజియం, రూ.27 కోట్లతో జగతిపల్లి రిసార్ట్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు మరెన్నో పర్యాటక ప్రదేశాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. పర్యావరణ హితంగా, ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తూ స్థానిక గిరిజన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించాలని పునరుద్ఘాటించారు. అడాలిలో ఉండటానికి ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని అన్నారు. ప్రకృతిని ఆస్వాదించుటకు అడాలి వద్ద ట్రెక్కింగ్, టెలిస్కోప్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి బెనరాయ్ వాటర్ ఫాల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. 1.50 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన మేరకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వద్ద అన్ని టెర్రైన్ వాహనాలను అభివృద్ధి చేస్తామన్నారు.
ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ సీతంపేట, భామిని ప్రాంతాల్లో అనేక సుందరమైన ప్రదేశాలు, జలపాతాలు ఉన్నాయని, స్థానిక గిరిజన యువతకు జీవనోపాధి కల్పించేలా అభివృద్ధి చేయాలని కోరారు.
పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్వీ మాధవ రెడ్డి మాట్లాడుతూ వ్యూ పాయింట్ చాలా అందంగా ఉందని, రాబోయే రోజుల్లో ఇది ప్రసిద్ధ గమ్యస్థానాలలో ఒకటిగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి యస్వంత్ కుమార్‌రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, టూరిజం అధికారి ఎన్ నారాయణరావు, గిరిజన సంక్షేమ ఇఇ ఎస్ సింహాచలం, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం అన్నా దొర, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణి, అడాలి వ్యూ పాయింట్ ప్రతినిధి విజయ్, స్థానికులు ఎస్ ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.





## పార్వతీపురం ఐటిడిఎ పిఓ అకస్మిక తనిఖీలు





**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబరు 27:** ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ కురుపాం మరియు గుమ్మలక్ష్మీపురం మండలాలలో పర్యటించి ఏకలవ్య పాఠశాల నిర్మాణపనులు, గర్భిణీ హాస్టల్ లను తనిఖీచేసారు.
కురుపాంలో నిర్మాణంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల పనులను పరిశీలించి, మిగిలిన పనులను వెంటనే పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేయాలన్నారు.
గుమ్మలక్ష్మీపురం %ుజ%(గర్భిణీ స్త్రీల హాస్టల్)ని తనిఖీ చేసారు. హాస్టలులో గర్భిణీలకు అందిస్తున్న సేవలు గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, గిరిశిఖర గ్రామాలలో గల హైరిస్క్ కేసులను ముందుగానే గర్భిణీల హాస్టల్ కు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ప్రసవాలు నూరు శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.



## విద్యా కుసుమానికి.. జేడీ ఫౌండేషన్ చేయూత

**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 26 :**భైరిపురం గ్రామం, మెరకమామిడి మండలం, విజయనగరం జిల్లాకి చెందిన రైతు బిడ్డ తాడెల అపర్ణ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ విశాఖపట్నం, కృష్ణా కాలేజిలో చదువుకున్నది. కానీ కాలేజీ ఫీజు బాకీ ఉండటం వలన కాలేజీ యాజమా న్యం వద్ద సర్టిఫికెట్లు ఇవ్వటానికి నిరాకరించిం ది. ఈ సందర్భంగా కాలేజీ ఫీజుకి చెల్లించడా నికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడం తో జే.డి. ఫౌండేషన్ సభ్యులు ప్రియాంక దండిని సంప్ర దించగా, ఫౌండేషన్ ఇంచార్జి మురళీమోహన్ కుమార్, వెంటనే స్పందించి, ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్, వి.వి. లక్ష్మినా రాయణ కి తెలియపరచి ఆమెకు మిగులు ఫీజు 45000/- వెంటనే చెల్లించి సహాయం అందిం చారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే అందిం చిన జేడీ ఫౌండేషన్ ఛైర్మన్ జేడీ లక్ష్మీనారా యణకి, మురళీమోహన్ కుమార్ కి మరియు నాగ మోహన్ కి కుమారి అపర్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్



**సీతంపేట పెన్ పవర్ సెప్టెంబరు 27 :** సీతంపేట మండలం మండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల్లో బోధన వారిలో పఠనాసక్తి గమనించారు. అంగన్వాడి కేంద్రం పరిసరాల పరిశుభ్రత, ఆహార పదార్థాలు తయారీ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను స్వయంగా చిన్నారులకు వడ్డించడమే కాకుండా ఆహార పదార్థాలు రుచిని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యానికి ప్రధమ కేంద్రాలుగా నిలవాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించడమే కాకుండా వాటిని తీసుకునే విధానం పట్ల చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. చిన్నారులు చదువు పట్ల శ్రద్ధ చూపే విధంగా అంగన్వాడి కేంద్రాల్లోనే సరైన బీజాలు పడాలని ఆయన ఆదేశించారు. చిన్నారులకు ఆటపాట విధానంలో విద్యాబోధన జరపాలని, అక్షర జ్ఞానం పొందుటకు ప్రధాన కేంద్రాలుగా నిలిచిపోవాలని ఆయన అన్నారు. తినే ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం నేర్పాలని ఆయన ఆదేశించారు.



వీడివీకేల సందర్శన
జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మండ గ్రామంలో వన్ ధన్ వికాస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విడివికెలు తయారు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. విడివికె సభ్యులతో ముఖాముఖి మాట్లాడి వారు తయారు చేస్తున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులకు నిలయంగా విడివికెలు మారాలని అన్నారు. నాణ్యమైన వస్తువులకు విక్రయాలు ఎక్కువగా జరుగుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# శాశ్వతమైన పనులన్నిటిలో శాశ్వత కార్మికులే ఉండాలి



- కలెక్టరేట్ మహా ధర్నా ఈ 30 తేది పిలుపు :-
- సిఐటియు అధ్యక్షులు
- బోనంగి చిన్నయ్య

**చింతపల్లి సెప్టెంబర్ 27 పెన్ పవర్ :-** శాశ్వతమైన పనులన్నిటిలో శాశ్వత కార్మికులే ఉండాలని,ఈ నెల 30న,చలో కలెక్టరేట్ మహా ధర్నాను,అన్ని విభాగాల లో పనిచేస్తున్న కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు అల్లూరు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆచార్య ఎన్ జి రంగా యూనివర్సిటీ కార్మికులకు సిఐటియు ముద్రించిన చలో కలెక్టరేట్ కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వతమైన పనులన్నిటిలో శాశ్వత కార్మికులు ఉండాలని కార్మిక చట్టాలు ఘోషిస్తున్నాయని,సెక్యూరిటీ హౌస్ కీపింగ్ తో సహా అన్ని శాశ్వత పనుల్లో పర్మినెంట్ కార్మికులు మాత్రమే పనిచేసే పద్ధతి 1991 ఏడాది వరకుకొనసాగింద

న్నారు.సరళీకరణ విధానాల పేరుతో ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో కార్మికులను పర్మినెంట్ చెయ్యని పద్ధతులు నానాటికి పెరగాయన్నారు.బిజెపి మోడీ పాలనలో నో పర్మనెంట్ సిద్ధాంతాన్ని ఆర్మీతో సహా పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. ఇటీవల బడ్జెట్లో పెట్టిన ఇంటర్న్ షిప్ తో సహా ట్రైనీ అప్రెంటిస్,ఆన్ జాబ్ ట్రైనింగ్, గౌరవ వేతనం,కాంట్రాక్ట్ పీస్ రేట్ టెంపరరీ,క్యాజువల్,డైలీ వేజ్,అగ్రిమెంట్ కార్మికులంతా ఈ కోవకు చెందినవారేన న్నారు.ఏ పేరు పెట్టిన కార్మికులను పర్మినెంట్ చేయకుండా ఉండడమే యాజమాన్యాలు,పాలకుల ఏకైక లక్ష్యమ న్నారు.గత 30 ఏళ్లకు పైగా ఒక క్రమ పద్ధతిలో పాలకులు ఈ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు.కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఓ అత్యంత తీవ్ర సమస్య ఇదన్నారు.బిజెపి మోడీ నాయకత్వంలో పెట్టుబడిదారీ మతోన్మాద కార్మిక,కర్షక వ్యతిరేక పాలన మనదేశంలో పదేళ్లకు పైగా తిష్ట వేసింద న్నారు.కార్పొరేట్లు ఏది కోరితే దాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు.ఒకవైపున కార్మికుల నిజ వేతనాలకు తీవ్రంగా కోత పెడుతూ మరో వైపున తెగ బలిసిన కార్పొరేట్లకు రూ.17 లక్షల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చారని ఆయన మండిపడ్డారు.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతకాలం నిరుద్యోగం ఉంటుందని,పోరాడి హక్కులు సాధించుకోవాలని,అందులో భాగంగానే ఈనెల 30న,దేశ వ్యాప్తంగా కార్మిక, శ్రామిక వర్గం తమ నిరసనను తెలియజేయాలన్నారు.పోలీస్,అటవీ,ఆరోగ్య కేంద్రం,ఐటీడీఏ శాఖలతో సహా వివిధ విభాగాల్లో కార్మికులంతా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సింగరావు,కొర్ర నాగేశ్వరరావు,రాజేశ్వరి,అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ బహుభాష ఉపాధ్యాయుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి.

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్.టి.బి. ఎమ్.ఎల్.ఇ.రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుపాంగి.శ్రీను, సవర దొంబు డిమాండ్.



**చింతపల్లి సెప్టెంబర్ 27 పెన్ పవర్ :-** ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాల విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న ఆదివాసి మాతృబహు భాష ఉపాధ్యాయులకు బకాయి వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి మాతృబహు భాష ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పాంగి.శ్రీను, సవర. డొంబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జూలై నెల నుండి విధులు నిర్వహిస్తున్న మూడు నెలల నుండి గౌరవ వేతనాలు ఇంకా చెల్లించలేదు. ఇచ్చే వేతనం చాలా తక్కువ అయినప్పటికీ కనీసం 3 నెలలు గడిచిన బకాయి వేతనాలు చెల్లించకపోవడం చాలా బాధాకరం. కావున బకాయి వేతనం తక్షణమే విడుదల చేయాలని, అన్ని ఐ.టి.డి.ఎ.ల ప్రాజెక్ట్ ఆఫీసర్స్, విద్యాశాఖ అధికారులు అన్ని ఐ.టి.డి.ఎ. లలో గతం నుండి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1327 మంది విధులు నిర్వహిస్తున్నారు.పాడేరు ఐ. టి.డి.ఎ. పరిధిలో 676మంది, సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో 153 మంది, పార్వతిపురం ఐ.టి.డి.ఏ. పరిధిలో,176మంది,కే.ఆర్.పురం ఐ.టీ.డీ.ఏ. పరిధిలో 98 మంది, రంపచోడవరం ఐ.టీ.డీ.ఏ. పరిధిలో 15మంది రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు కాలం నుండి విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో జీవనం గడుపుతూ నిధులు నిర్వహిస్తున్నారు.పాడేరు ఐ.టి.డి.ఏ. పరిధిలో ఆదివాసి మాతృభాషలైన కువి, ఆదివాసి ఒరియా, కొండ బాష, పార్వతిపురం సీతంపేటలో ఐ.టీ.డీ.ఏ. ల పరిధిలో సవర భాష,కే.ఆర్. పురం ఐ.టి.డి.ఏ. పరిధిలో కోయ భాష, రంపచోడవరం ఐ.టీ.డీ.ఏ. పరిధిలో కోయ భాష, మైదాన ప్రాంతంలో ఉన్న శ్రీశైలం, కడప, కర్నూలు, నెల్లూరు ప్రాంతాలలో సుగాలి భాషలలో మాతృ భాష విద్యా వ్యవస్థ నడుపుతున్నాయి. నాడు పదవ తరగతి అర్హతతో స్థానిక యువతి యువకులను ఐ.టీ.డీ.ఏ.ల ద్వారానియమించారు.నేడు బీఈడీ,డైట్, డిగ్రీ ఉన్నత చదువులు చదివి బోధించడం వల్ల ప్రాథమిక విద్యలో గిరిజన భాషలకు విద్యార్థుల అభ్యసించే భాషకు వంతెన లాగా ఉపయోగపడుతుంది. అందువలన ప్రాథమిక విద్యలోనాణ్యత నైపుణ్యత పెరిగింది అన్నారు. చాలా పాఠశాలలలో ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కూడా ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయులతోనే నడుపుతున్నారు అందువల్లనే గ్రామీణ ప్రాంతంలో విద్యార్థుల డ్రాప్ శాతం కూడా తగ్గింది. ఇంత విశిష్టమైన సేవలు అందిస్తున్న ఆదివాసి మాతృ బహు భాష ఉపాధ్యాయులకు తక్షణమే బకాయి వేతనాలు చెల్లించే విదంగా అన్ని ఐ.టీ.డీ.ఏ. ల పరిధిలో ఉన్న అధికారులు చొరవ తీసుకోవాలని, వారికి కనీసం జీతాలు పెంపు ఉద్యోగ భద్రత కల్పించాలనికోరుతూ డిమాండ్ చేయడం జరిగింది.

# యధావిధిగా విధుల్లోకి వైద్యాధికారులు....!

### పీహెచ్సీల్లో మళ్లీ కొనసాగుతున్న వైద్య సేవలు



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 27:** పది రోజులుగా సక్రమంగా విధుల్లోకి రాని వైద్యాధికారులు శుక్రవారం నుండి యధావిధిగా తమ విధులకు హాజరై పిహెచ్సీ ల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు మండలం లోని రాజేంద్రపాలెంతో పాటు యు. చీడిపాలెం కంటారం డౌనూరు పీహెచ్సీలు , అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని పిహెచ్సీలలో ప్రభుత్వ వైద్యులు శుక్రవారం నుండి హాజరై రోగులను పరీక్షలు చేస్తున్నట్టు వైద్య అధికారిణి మనోజ్ఞ తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న వైద్యులకు నష్టం కలిగేలా (పి జి సీట్లు తగ్గే విధంగా )రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.85 విడుదల చేసిన సంగతి తెలిసిందే.పిహెచ్సీ ల్లో పనిచేసే వైద్యులు దానిని వ్యతిరేకిస్తూ తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన ఆ జీవోను వెనక్కి తీసుకోవాలంటూ శాంతియుతంగా నిరసనలు తెలియజేసారు. దీనితో 26న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీ ఎం.మరియు వైద్య ఆరోగ్యశాఖమంత్రి తో వైద్యులంతా సంప్రదించినట్టు ఆమె తెలిపారు.వారి చర్చల్లో 85జీవో రద్దుకు సానుకూలంగా స్పందించినట్టు ఆమె వివరించారు. ఈనెల 17నుండి 26 వరకు సమ్మె చేసిన తామంతా రాష్ట్రవారీగా 27 నుండి తమ విధుల్లోకి చేరి యధావిధిగా డ్యూటీ చేస్తూ పెషేంట్స్ ను పరీక్షలు చేస్తున్నట్టు రాజేంద్రపాలెం పిహెచ్ సీ వైద్యాధికారిణి మనోజ్ఞ తెలిపారు.

# జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పనితీరు సంతృప్తి కరం



- సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి.లావణ్య వేణి



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పనితీరు సంతృప్తికరంగా ఉందని సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి.లావణ్యవేణి కితాబిచ్చారు. జిల్లా కలెక్టర్ విచక్షణ నిధుల నుండి రూ.5 కోట్ల రూపాయలతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లను పునరుద్ధరించినందుకు ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినం దుకు జిల్లా కలెక్టర్కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ నెం.1, విశాఖ సెంట్రల్ పార్కు వద్ద నున్న బాలికల కళాశాల, హాస్టల్ ను ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. హాస్టల్లో అందుతున్న సౌకర్యాలు, మెనూ అమలు మరియు అధ్యయనాల నాణ్యతపై కళాశాలలో చదువుతూ హాస్టల్లో ఉండే బోర్డర్లతో ఆమె సంభాషించారు. హాస్టల్లో ఎదురవుతున్న అసౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు తమకు అందుతున్నాయని, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేయడంతో ఆమె సంతృప్తి చెందారు. సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లోని బోర్డర్లకు దుప్పట్లు పంపిణీ చేసి చదువుపై దృష్టి సారించేలా బోర్డర్లను ఆమె ప్రోత్సహించారు. కాలానుగుణ వ్యాధుల నివారణ, ఫుడ్ పాయిజనింగ్, హాస్టల్లోని బోర్డర్ల భద్రతపై ప్రభుత్వం జారీ చేసిన విధి విధానాలను సంక్షేమ అధికారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్థలం అందుబాటులో ఉన్న చోట కిచెన్ గార్డెన్ పెంచాలని ఆమె సూచించారు. జిల్లాలోని ఎస్సీల అభివృద్ధికి అనువైన భవన నిర్మాణం కోసం సిరిపురంలోని సాంఘిక సంక్షేమ శాఖ స్థలాన్ని ఉప సంచాలకు లతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భం గా కాస్మోటిక్స్ ఛార్జీలు,వంట పాత్రలు, బయో మెట్రిక్ పరికరాలు సరఫరా, ప్రస్తుత ధరల ప్రకారం డైట్ ఛార్జీలు పెంచాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు మోహి ని, కార్యదర్శి అలివేలు మంగ, కోశాధికారి ఆనంద్ సంచాలకులకు వినతి పత్రం అందజే శారు.



ఈ పర్యటనలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామారావు, సహాయ సంక్షేమ అధికారులు శ్యామల, రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో పర్యాటక దినోత్సవం వేడుకలు.







**అరకులోయ పెన్ పవర్ 27 :**మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాడేరు ఐటీడీఏ వారి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగం, అధ్యక్షతన అరకు టూరిజం విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పర్యాటక గొప్పతనాన్ని, పర్యాటక పరిరక్షణను తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే భరత్ కుమార్ నాయక్, టూరిజం సెల్ మేనేజర్ ఎన్ మురళి కృష్ణ, మ్యూజియం యూనిట్ మేనేజర్ పి మణికుమార్, అసిస్టెంట్ యూనిట్ మేనేజర్ ఎస్ శారద ఎన్ఎస్ఎస్ పిఓ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, ప్రోటోకాల్ మేనేజర్ జి గణపతి నాయుడు, గిరి గ్రామదర్శిని యూనిట్ మేనేజర్ సిహెచ్ సుమన్, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజు బాబు స్థానిక ఎమ్మార్వో ఎం వేణుగోపాల్ పర్యవేక్షణలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటకంలోనే ఒక గొప్ప పర్యాటక ప్రాంతం అయిన అరకును అందంగా ఉంచాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.తదుపరి ట్రైబల్ మ్యూజియంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు దింసా నృత్యం, పర్యావరణం పర్యావరణ పరిరక్షణ పర్యాటక ప్రదేశాలు పరిరక్షణ అనే అంశాన్ని తెలియజేస్తూ విద్యార్థులు మంచి స్కిట్ ను ప్రదర్శించడం జరిగింది. అదేవిధంగా చొంపి దింసా , పద్మాపురం దింసా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యంతోనే ప్రజలకు తాగునీటి సమస్య...సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

- మూడోవ రోజుతో ముగిసిన రిలే దీక్షలు
- మంచినీటి సమస్యపై ప్రచార కరపత్రం విడుదల





**కలెక్టరేట్ పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27**

పాలకులకి మద్యం మీద ఉన్న మత్తు మంచినీటి సమస్యపై లేదని, ప్రభుత్వాల నిర్లక్ష్యం తోటే ప్రజలకు నీటి కష్టాలు ఎదురవుతుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. తారాపురం పట్టణ మంచినీటి సమస్యలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు శుక్రవారానికి మూడోవ రోజుకి చేరడంతో దీక్ష శిబిరంలో ఉన్న మహిళలకు మద్దతు తెలిపారు. అనంతరం మంచినీటి సమస్యపై ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావమ్మ మాట్లాడుతూ పాలకులకు బుల్లెట్ ట్రైన్లపై, విమానాశ్రయాలపై, మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రజల స్థానిక అవసరాలపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంలో ప్రతినిధులు వాడ వాడ పర్యటించి సమస్యలపై ఆరా తీసి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారం చేస్తామని నమ్మించి, నేటికీ మూడు నెలలు గడిచినప్పటికీ కనీస మంచినీరు కూడా అందివ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వ ఉన్నత యంత్రాంగం ఉన్నదా అని ప్రశ్నించారు. పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడక ముందు ఉన్న నీటి వనరులతో, యాభై ఏళ్లు పూర్తయినప్పటికీ నీటి వనరులను పెంచకపోవడం, బురద నీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడం అన్యాయం, ఇది పాలకుల నిర్లక్ష్యం కాదా అని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు పన్నులు వసూలుతో పాటు మురుగునీటి కాలువలు, రోడ్లు, పట్టణ శివారు ప్రాంతాలు శుభ్రం చేయడంలో కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మంచినీటి సమస్య కేవలం మహిళల సమస్య మాత్రమే కాదని యావత్తు ప్రజానీకా సమస్యని ఈ కార్యక్రమాన్ని ముక్తకంఠంతో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని అప్పుడే మన నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుందని అన్నారు.

అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి మంచినీటి సమస్యపై ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ త్రాగునీరు సమస్య పరిష్కారంకై గత మూడు రోజులుగా చేపడుతున్న రిలే దీక్షలు ముగిసిందని అలాగే దీక్షల్లో పాల్గొన్న తోటి మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 1 న మున్సిపాలిటీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ప్రజా ప్రదర్శన , కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని పట్టణ మహిళలు, మేధావులు, అభ్యుదయవాదులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు వి. ఇందిరా, నాయకులు జి తులసి, ఎం గౌరీ, రవణమ్మ, సరస్వతి, బిందు సిఐటియు జిల్లా కార్యదర్శి వై మన్మధరావు , సిఐటియు నాయకులు బి. సూరిబాబు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# "ఎం.జి.ఎం"పేరుతో సెవెన్ హిల్స్ అధునాతన సేవలు



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 27,** ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో ఒకటైన ఎంజీఎం హెల్త్ కేర్ సేవలు వినియోగిస్తూ ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ గా సేవలు అందించనున్నట్లు ఎంజీఎం హెల్త్ కేర్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత రాజగోపాలన్ తెలిపారు. సిరిపురం స్థానిక హొటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజగోపాలన్ తో పాటు వింగ్ కమాండర్, సీఈవో ఎంకే బోస్ సమక్షంలో నూతన లోగోని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డూయింగ్ మోర్ బెటర్ అనే నినాదంతో సెవెన్ హిల్స్ హాస్పిటల్ వారస త్వాన్ని కొనసాగించేందుకు ఎంజీఎం హెల్త్ కేర్ గా నామకరణం జరిగిందన్నారు. దశాబ్దాలుగా విశాఖలో సేవలందిస్తున్న సెవెన్ హిల్స్ సంస్థ స్ఫూర్తిని పాటిస్తూ ఎంజీఎం నైపుణ్యంతో మధునాతన చికిత్సలు ఆధునిక వైద్య సాంకేతిక విధానంతో మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామన్నారు. పునర్వ్యవస్థీకరించిన ఎంజీఎం సెవెన్ హిల్స్ అదునాతన క్రిటికల్ కేర్ యూనిట్లు, ఇంటెన్స్ కేర్ యూనిట్లు, తోపాటు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు కలిగి ఉన్నాయన్నారు. అలాగే వంద మందికి పైగా వైద్యులు 700 మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సేవలలో క్లిష్టమైన వైద్య పరిస్థితిలను సైతం అధికమించి సమగ్రమైన సంరక్షణ సేవలో అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## గురుకులకళాశాలను తనిఖీ చేసిన "టాస్క్ ఫోర్స్"



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 27:** ఈనెల 27 శుక్రవారం మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలను టాస్క్ ఫోర్స్ అధికారి కె.సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులం నుండి విచ్చేసిన ఆయన కళాశాలను తనిఖీ చేసి కళాశాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనతీరు, మెనూ అమలు తీరును ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. అలాగే సిబ్బంది, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుని, కళాశాల పరిసరాలను కూడా ఆయన పర్యవేక్షించారు. కళాశాల తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాధరావు, పలువురు అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అసరడలో 860 కిలోల గంజాయి పట్టివేత.

- గంజాయి సాగు, రవాణా, అమ్మకం చట్ట రీత్యా నేరం.
- అల్లూరి జిల్లా ఏ ఎస్పీ కే ధిరాజ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 27.** అక్రమంగా తరలిస్తున్న 860 కిలోల గంజాయిని ముంచంగిపుట్టు పోలీసులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాడేరు ఏ ఎస్పి కె.దిరాజ్ మీడియాతో మాట్లాడుతూ.. మండలంలో మారుమూల వనుగుమ్మ పంచాయతీలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న విశ్వాసనీయ సమాచారం మేరకు ముంచంగిపుట్టు ఎస్సై, సిబ్బంది వనుగుమ్మ పంచాయితీ, అసరాడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక ద్విచక్ర వాహనంతో పాటు వెనకాల వస్తున్న బొలెరో వాహనాన్ని ఆపగా పోలీస్ పార్టీని చూసి బొలెరో లో ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారవ్వగా, ద్విచక్ర వాహనం నడుపుతూ పైలట్ గా వ్యవహరిస్తున్న కుంబిరిపడ గ్రామానికీ చెందిన చెండా ఆనందరావు అనే వ్యక్తిని, బొలెరోను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సదరు బొలెరోను పరిశీలించగా 43 మూటలలో 860 కిలోల సుమారు 43 లక్షల విలువచేసే గంజాయి ఉన్నట్టు గుర్తించి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న 10జె 7996 నంబరు గల బొలెరో వాహనాని, ఏపి 31ఈ ఎన్ 4595 నంబరు గల ద్విచక్ర వాహన్నాని సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తప్పించుకున్న ఇద్దరు వ్యక్తులను కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేయడం, అమ్మడం, రవాణా చేయడం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు, స్థానిక ఎస్సై రవీంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి రాట ఉడుపు

ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





**గాజువాక: పెన్ పవర్,సెప్టెంబర్ 26:**
గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో కణితి యాదవ్ వీధిలో శ్రీ కృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రాట ఉడుపు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు అందరికీ ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని అభిలాషించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దుర్గాదేవి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవర తాతరావు, కడుపుట్ల శ్రీను ఇసరపు అప్పలరాజు బొట్టా రవి, చొప్ప కృష్ణ, పల్లా దేముడు బొట్ట అర్జున్, చట్టి తాతారావు మహిళలూ, శ్రీకృష్ణ యాదవ్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చింతలపూడి సెక్టార్లో పోషణ వేడుకలు...!



**కొయ్యూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27:** శుక్రవారం మండలంలోని చింతలపుడి ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎం.మాకవరం, చింతలపూడి అంగన్వాడి కేంద్రాల్లో కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి ఆధ్వర్యంలో పోషణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదుగురు గర్భవతులకు సీమంతం నిర్వహించి, 6నెలలు నిండిన బాబుకు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టటం కోసం అన్న ప్రాసన చేసారు. గర్భవతులు 9 నెలలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషణ ,సమతుల్య ఆహారం గురించి వివరించారు. ప్రతీ ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని, హెచ్ బి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హై రిస్క్ గర్భవతి హెూం విజిట్ (గృహ సందర్శనం) చేసి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా పోషణ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ టీం ఆశ, ఏఎన్ఎం,సచివాలయ సిబ్బంది, ఎమ్మెస్కే కళ,23 మంది అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామ సర్పంచ్ కోడ చినతల్లి ,గ్రామస్తులు, గర్భవతులు,బాలింతలు ,పిల్లలు ,సూపర్వైజర్ సునీత,కొండమ్మ , మహాలక్ష్మి, బాలామణి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం

- అభియాన్ పేరిట మాసోత్స వాలు నిర్వహణ
- అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహణ
- శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్




**శ్రీకాకుళం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని ఐసీడీఎస్ భవనంలో పోషణ అభిమాన్ మాసో త్సవ కార్యక్రమాలను స్థానిక ఐ.సీ.డీ.ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోందన్నారు. గర్భి ణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నా రుల ఆరోగ్య పరిస్థితులపై అధికారులు, ఐ.సీ.డీ.ఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. గ్రామస్థా యిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు ప్రణాళికలు రూపకల్పన చేశారపకపానేజ ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని సూచించారు. పోషణ మాసోత్స వాలు విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం, అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యాచర ణ రూపొందించిందని వివరించారు. ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్, చిన్నారుల బరువులు చూడడం, చిన్నారులకు టీకాలు, గర్భిణుల బరువు చూడడం, పరీక్షలు చేయించ డం, పోషకాహారం, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని చెప్పారు. చిన్నారులు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీ.డీ.పీ మండల నాయకు లు, కార్యకర్తలు, ఐ.సీ.డీ.ఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు ఉన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం100 రోజులలో ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ










**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**
జి. వి.ఎం.సీ పరిధి 41 వార్డ్ ,42 వార్డ్ లో ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక దక్షిణ నియో జకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కార్యక్ర మంలో పాల్గొన్న , టీ.డీ.పీ ఇన్చార్జి సుధాకర్, నార్త్ ఇన్చార్జి ఉషాకిరణ్ , సౌత్ ఇన్చార్జి శివ ప్రసాద్ రెడ్డి, బి.జె.పి సౌత్ అత్తిలి శంకర్రావు, జోనల్ కమిషనర్ రాము శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలోదక్షిణ నియోజకవర్గ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన 41, 42 వార్డ్ ల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని అదేవిధంగా రాబోయే రోజులలో జరిగే అభివృద్ధి పై పలు అంశాలను ప్రజలకు వివరిం చారు. 100 రోజులలో ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన సి.ఎం, డిప్యూటీ సి.ఎం.కి ధన్యవా దాలు తెలిపారు. సంక్షోభం లో ఉన్నప్పటికీ అభివృద్ధి లో ముందుకు వెళు తున్నామని అన్నా రు. అనం తరం ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కరపత్రా లను అందజేశారు. రానున్న కాలంలో దక్షిణ నియోజకవర్గం లో చేపట్టబోయే అభివృ ద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని అన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభం, ఉద్యో గస్తులకు జీతాలు, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ,పంచాయతీ అభివృద్ధి వంటి ఎన్నో సంక్షే మ కార్యక్రమాలు అతి తక్కువ కాలంలో చేపట్టి న ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నా రు. కార్యక్రమంలో సభా అధ్యక్షత జగదీష్, వహించగా,టీ.డీ.పీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ గారు, నార్త్ జె.స్.పి ఇన్చార్జి ఉషాకిరణ్ , సౌత్ జె.స్.పి ఇన్చార్జి శివ ప్రసాద్ రెడ్డి, బిజెపి సౌత్ అత్తిలి శంకర్రావు , కూటమి వార్డ్ అధ్యక్షులు మధుబాబు, ఆంథోనీ శేకర్, సంజీవరావు, నాగమణి, రమణ, గురుగోవింధ్ తో పాటు కూటమి శ్రేణులు జుబెర్, బానోజీ రావు, అలేఖ్య, కృష్ణ, గవర రమణ జోనల్ కమిషనర్ రాము,ఆఫ్ పద్మ పాల్గొన్నారు.
అనంతరం ద్వారకా నగర్ 2 వ లైన్ లో కోరా షు మేకర్స్ నూతన ప్రీమియం మల్టీ బ్రాండెడ్ మెగా ఫుట్వేర్ షోరూమ్ ను దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దలు దీపక, సునీల్ పాల్గొన్నా రు....





## అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షునిగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు నియామకం హర్షనీయం

దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ సెప్టెంబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించటం అభినందనీయమని గూడెం కొత్త వీధి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా నూతన వైసిపి అధ్యక్షునిగా నియమితులైన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకి అభినందనలు తెలియజేస్తున్నామని, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అధ్యక్షతన వైసిపి అభివృద్ధికి కృషి చేస్తామని ఆయనతోపాటు కలిసి పని చేస్తామని సర్పంచ్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం- ఎమ్మెల్యే గణబాబు







### పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని

### పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**
జి వి.యం.సి పరిధి 58వ వార్డు శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పౌష్టికాహార మహెరీత్స వాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నా రు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింత లు మంచి పౌష్టికాహారం తెలుసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియో గం చేసుకోవాల న్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంటూ వ్యాధులను దరిచేరనియ వద్దన్నారు. ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వా డీల్లో చేర్పించాలన్నా రు. బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు, బాల్యవివాహాలు నిరోధించుటకు సహకరించాల న్నారు. గర్భిణులు, బాలింతలు తక్కువ ఖర్చు తో తయారుచేసిన అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారు లకు అన్న ప్రాసనాలు చేశారు.సి.డి.పి.ఓ కుమా రి ఏ.సి.డి.ఎస్.జి శ్రీలత నిహారిక, సూపర్వైజర్ వరలక్ష్మి, , టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు జోన్ 1 కోఆర్డినేటర్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు 58 వ వార్డు అధ్యక్షు డు కోరాడ శ్రీను, వార్డు ప్రధాన కార్య దర్శి పోతాబత్తుల శ్రీను టి.డి.పి సీనియర్ నాయకు లు పూడి విజయభాస్కర్ 61వ వార్డు అధ్యక్షు రాలు సర్వసుద్ధి శ్రీలక్ష్మి అంగన్వాడీ కార్యకర్త లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# తహసీల్దార్,కార్యాలయం వద్ద నిరసన





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.27**మండలంలోని వడ్డిగూడెం గ్రామప్రజలకు,ప్రభుత్వం ద్వారావచ్చే వరద పరిహారంలో అవకతవకలు జరిగాయని,గ్రామస్థులు శుక్రవారం తహసీల్దార్,కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇటీవల వచ్చిన గోదావరి వరదలు కారణంగా ప్రతి సంవత్సరం సర్వం కోల్పోతున్న వరద గృహల బాధితులకు,పదివేల రూపాయలు ఇచ్చే సహాయంలో అవకతవకలు జరిగాయని,స్థానిక వి.ఆర్.ఓ.ద్వారా తమకు అన్యాయం జరిగిందని,వరద సమస్య పై విచారణ జరిపించాలని,ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మండల తహసీల్దార్,ఎస్,సుబ్బారావుకు వినతిపత్రాన్ని, అందజేయడం జగిగింది.వరద బాధితులకు వచ్చే పరిహారం పై తగు చర్యలు తీసుకుంటామని,వరదబాధితులకు,తహసీల్దార్,భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో లోళ్ళ ప్రసాద్, కర్నాటి రాంబాబు,(యేసు)ముత్యాల శ్రీరామ మూర్తి, పొద్దూల శంకర్ రావు,పొద్దూల నరసింహరావు,బాగుల అంజనరావు,నాళ్లరపు రాజు,ముత్యాల శివకుమార్, దాసుకొండ రాజు,రామగిరి రమణయ్య,ముత్యాల సురేష్, పిడుగు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# డ్వామా పిడి అప్పారావు పదవీ బాధ్యతలు స్వీకరణ

## ఏపీడీలు, సిబ్బంది శుభాకాంక్షలు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:**పశ్చిమగోదావరి జిల్లా గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ పథకం సంచాలకులు(పీడీ)గా డాక్టర్ కె సిహెచ్ అప్పారావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డ్వామా పీడీ గా పనిచేసిన ఏం.ప్రభాకర్ రావు తాడేపల్లిగూడెం డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా బదిలీపై వెళ్ళినారు. డాక్టర్ కె సిహెచ్ అప్పారావు ఇంతవరకు నరసాపురం డివిజన్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లా పథక సంచాలకులుగా కలెక్టరేట్ లోని డ్వామా కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.పదవి బాధ్యతలు చేపట్టను సందర్భంగా సిబ్బంది, ఏపీడిలు, ఏ పీ ఓ లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ





**అమాయాక గిరిజనులపై మావోయిస్టుల దురాగతం**

**ఇకనైనా ఆపండి**

**మన్యం అభివృద్ధి కావాలంటే పోలీసు అవుట్ పోస్టులు**

**ఇంకా రావాలి**

**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**ఏడుగురాళ్ల సంత లో గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించాలి. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ, మావోయిస్టుల వారోత్సవాల పేరుతో ప్రతి నెల వారం రోజులకు పైగా బంద్ లు నిర్వహిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారని, గిరిజన హంతకులు మావోయిస్టులనీ, గిరిజన ద్రోహులను కఠినంగా శిక్షించాలి అని, అభివృద్ధి కి మావోయిస్టుల అడ్డంకులుగా మారుతున్నారని నినాదాలు చేశారు. గిరిజనులను బెదిరించి మావోయిస్టులు వారి పనులకు వాడుకుంటూ గిరిజనలమైన మమ్మల్ని చంపడం అపరా అని గిరిజనుల ప్రాణాలు మీకు లెక్కలేదా అని అన్నారు. మీకు దాహంగా ఉంటే నీళ్లు తాగండి మా అడవి బిడ్డల నెత్తురు కాదని, గిరిజనుల అభివృద్ధి కోసమే మా పోరాటం అని, మేము ప్రయాణించే బస్సులను తగల బెడుతున్నారు. మేము నడిచేందుకు రోడ్లు వేస్తున్న యంత్రాలను కాల్చేస్తున్నారు అని అన్నారు. అమాయాక గిరిజనులపై మావోయిస్టుల దురాగతం ఇకనైనా ఆపండి అంటూ, మా మధ్యే ఉంటూ, మా మెతుకులే తింటూ, మమ్మల్నే చంపటమా మీ ఉద్యమం ముఖ్య ఉద్దేశం, మాకొద్దు మీ వారోత్సవాలు అంటూ అభివృద్ధి ని అడ్డుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు ఆదివాసిలు. మన్యం అభివృద్ధి కావాలంటే పోలీసు అవుట్ పోస్టులు ఇంకా రావాలి అని గిరిజనలమైనా మా బతుకులలో వెలుగులు నిండాలని కి అని ఏడుగురాళ్ళ పల్లి వారంతపు సంతలో ర్యాలీ నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి రెక్కలు






**కాజులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** మండల పరిధిలోని తనుమళ్ళ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి అధ్యక్షురాలుగా గ్రామ సర్పంచ్ పోతుల భవాని వ్యవహరించారు.శుక్రవారం కార్యక్రమాన్ని ఎంపీడీవో నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవానీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయడం విశేషమన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి రెక్కలు వచ్చాయని ఆమె వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన పాలనను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టారని ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా తను మల్ల గ్రామంలో ఇదీ మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం అర్షనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో నాగేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటమి ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జనసేన నాయకులు డేగల సతీష్ మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు వరదలకు విజయవాడ వాసులు సర్వం కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారన్నారు. అలాంటి ఆపత్కాల సమయంలో నేనున్నానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. అంతేకాక సరవేగంగా నష్టం అంచనా వేయించి కేంద్రానికి నివేదిక పంపించారని సతీష్ గుర్తు చేశారు. 15 రోజుల్లోనే వరద బాధితులకు పరిహారం చెల్లించి, వారంతా వరదలు వచ్చిన విషయాన్ని మర్చిపోయేలా చేసిన ఘనత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దేని ఆయన వివరించారు. అలాగే నష్టపోయిన కుటుంబాలకు 25 వేల రూపాయల చొప్పున పరిహారం అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన స్వర్ణాంధ్ర పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, భూల అప్పారావు, పలివెల రాజు, పేపకాయల బాబ్జి, రెడ్డి శేషారావు, పోతుల భీమరాజు, పోతురాజు భీమారావు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

## -సిఐటియు




**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 27.**మండలంలోని వాలంటీర్స్ సిఐటియు ఆధ్వర్యంలో కోతులుగుట్ట నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గౌరవ అధ్యక్షులు కొమరం పెంటయ్య మాట్లాడుతూ వాలంటీర్స్ ప్రభుత్వం ఉద్యోగాల భద్రత కల్పించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని,రాజీనామా చేసిన వారిని విధులలోకి తీసుకోవాలని,వాలంటీర్స్ పెంచిన వేతనంతో కూడిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం వాలంటీర్స్ మా సమస్యలను పరిష్కరించాలంటూ ఎంపీడీవో కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ కె శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో చిచ్చుడి మహేష్, సొందె పద్మ, మడకం రవి వాలంటీర్స్ పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచినట్లు సామర్లకోట పట్టణంలోని అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జిల్లాస్థాయి, ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ - 14 ఖోఖో బాలికల విభాగంలో పి. జ్యోత్స్న, దుర్గాసాయి, జి. లక్ష్మీ వర్షిణి, పి. దుర్గా సృజన, కె. యశ్వంత్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం, కోచ్ రవి, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

## మరిడమ్మ సన్నిధిలో

## వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బేటి- బచావో- బేటి

## బడావో పై అవగాహన



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్ 27:**మండలంలోని మార్టేరు పూర్ణోదయ కళాశాల నందు విద్యార్థినులకు బేటి- బచావో- బేటి బడావో పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమములో ఈ క్రింది అంశాలపై ఆరోగ్య విద్య బోధన చేసి ఉన్నారు. ఈ సందర్భంగా బేటి బచావో -బేటి బడావో, కిశోర బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, పౌష్టిక ఆహారంపై విద్యాబోధనగురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎగ్జిక్యూటివ్ పి బి రామారావు, ఎంపీహెచ్ఏఎం డి రామకృష్ణ , కే అలేఖ్య, కళాశాల ప్రిన్సిపాల్ జేపీ సత్యనారాయణ, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెనుమంట్ర ఏఎస్ఐ గా సత్యనారాయణ నియామకం

**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-26 :**పెనుమంట్ర ఏ ఎస్ ఐ గా మొనవర్తి సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెనుమంట్ర పోలీస్ స్టేషన్ లో గత కొంత కాలం నుంచి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొంది ఇదే స్టేషను లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**చింతూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 27:**చట్టి గ్రామానికి చెందిన తుర్రం సీతమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు భారీ వర్షాలకు నేలకూలడంతో నిరాశ్రరాలైంది. గ్రామస్తులు సీతమ్మ ఇంటి నిర్మాణానికి గాను సహాయం చేయవలసినదిగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించగా నిర్మాణానికి కావలసిన పది ఇనుప పైపులు 10 సిమెంట్ రేకులను తన ట్రస్ట్ జీకే సిటీ ద్వారా సీతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుర్రం ముత్తయ్య జెకె సిటి ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువులకు పునాదులు అంగన్వాడీ కేంద్రాలు - బంజారా బజరంగీ భేరి



**టీ నర్సాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో రేచర్ల గ్రామ అంగన్వాడీ సెంటర్ నందు విద్యార్థులకు పలకలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా చింతలపూడి మండల సంఘ నాయకులు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ అమ్మ ఒడి నుండి చదువుల బడికి వెళ్లే పసి పిల్లలకు ఆటలు,పాటల ద్వారా పునాదులు వేసి విద్యాభ్యాసంకు బీజాలు అంగన్వాడీలోనే పడతాయని అన్నారు. గ్రామ కమిటీ కోశాధికారి కునుసోత్ వెంకన్న బాబు నాయక్ మాట్లాడుతూ బడి అంటే భయం పోయి చదువుల పట్ల ఇష్టం కలిగేలా అంగన్వాడీ కేంద్రాలు పిల్లలను విద్యా మార్గంలో ప్రయాణించేలా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ మరియు సంఘ నాయకులు లకావత్ శివ నాయక్, జరభల చలం నాయక్, భూక్యా రమేష్ నాయక్, లకావత్ రామచంద్రరావు మొదలగువారు పాలుగొన్నారు.

### సబ్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు

### చింతూరు మోతుగూడెం పోలీస్ స్టేషన్లో






**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి రెండు పోలీస్ స్టేషన్స్ కి కొత్తగా సబ్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యత స్వీకరించారు. చింతూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పి, రమేష్,మోతుగూడెం ఎస్సైగా కే శివ నారాయణ బాధ్యతలు చేపట్టారు. గతంలో పాడేరులో ఎస్సైగా పనిచేస్తున్న శివ నారాయణ బదిలీపై మోతుగూడెం వచ్చారు.

## పాలకొల్లు రూరల్ ఎస్సైగా సురేంద్ర కుమార్

### బాధ్యతలు చేపట్టిన ఎస్సై కు సిబ్బంది శుభాకాంక్షలు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:** నరసాపురం డివిజన్ పాలకొల్లు సర్కిల్ పరిధిలోని పాలకొల్లు రూరల్ ఎస్సైగా బి. సురేంద్ర కుమార్ పదవి బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. గతంలో ఈయన పోడూరు ఎస్సైగా పనిచేశారు. బదిలీపై పెనుమంట్ర ఎస్సైగా తదుపరి పాలకొల్లు రూరల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ పాలకొల్లు రూరల్ పరిధిలోని ప్రజలకు న్యాయపరమైన ఏ ఫిర్యాదు తమ దృష్టికి వచ్చినా త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర సేవలందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్టేషన్ పరిధిలోని తోటి పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పోడూరు ఎస్సైగా సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:**నరసాపురం సబ్ డివిజన్, పాలకొల్లు సర్కిల్ పరిధిలోని పోడూరు ఎస్సైగా కె. సుధాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన డి రామ్ కుమార్ బదిలీపై వెళ్ళాంతో ఆ స్థానంలోకి సుధాకర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల నుంచి ఏ ఫిర్యాదు అందిన సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మార్టేరు-పాలకొల్లు రహదారిని పట్టించుకోండి..!






**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** మండలంలోని మారుటేరు-పాలకొల్లు రహదారిని కాస్త పట్టించుకుని కనీసం మరమ్మతులైన చేపట్టాలని మండలంలోని మారుటేరు గ్రామానికి చెందిన రామకృష్ణ సేవా సమితి సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగి చిర్ల సూర్యనారాయణ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మార్టేరు కూ డలి నుండి శివరావుపేట శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వరకు అడుగు అడుగున గోతులు ఏర్పాడి ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ రహదారిని గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దారి మొత్తం గోతులు వల్ల తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దయుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణం మాట ఎలా ఉన్నా, కనీసం గోతులైన పూడ్చి పుణ్యం కట్టుకోవాలని చిర్ల కోరుతున్నారు.

# వైసీపీ హయాంలో భ్రష్టు పట్టిన తిరుమల పవిత్రత

### మత పరమైన గొడవలు సృష్టించేందుకు తోట ప్రయత్నం

### తోట విధానాన్ని ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే వేగుళ్ల



**మండపేట. పెన్ పవర్. సెప్టెంబర్ 27 :**మండపేట: వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి పవిత్రతను భ్రష్టు పట్టించారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. మండపేట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం వైసీపీ ఐదేళ్ళ పాలనలో చేసిన అనేక అవకతవకలను బయటపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి మహా ప్రసాదమైన లడ్డూలో కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి ఉపయోగించి తిరుమల పవిత్రతను అపవిత్రం చేశారన్నారు. దీనిపై హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారన్నారు. కాని జగన్, వైసీపీ నాయకులు చేసిన తప్పుకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామికి క్షమాపణలు చెప్పుకోవటం మానేసి ఏ మాత్రం సిగ్గు లేకుండా చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే మతపరమైన గొడవలు సృష్టించే ఉద్దేశ్యంతో ఈ నెల 28న మండపేట పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయడానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సిద్దమయ్యారని, ఈ విధానాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. దీన్ని అడ్డుకునే తీరతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మండపేట నియోజకవర్గ జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ మండపేట టీడీపీ కార్యాలయానికి భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!



బ్రెయిన్ ట్యూమర్...

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు - ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



లక్షణాలు...

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం - సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది.

పెరిటల్ లోబ్లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.

ఆక్సిపీటల్ లోబ్లో కణితి ఉంటే దృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు. మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం - బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

చికిత్స...

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్-సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది. కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

స్టీరియోటాక్టిక్ బయాప్సీ...

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.

స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు.

సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.

కారణాలు...

డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం

ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

వంశపారంపర్య కారణాలు - న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి

తీవ్రమైన గాయాలు (ట్రామా)

ఆధునిక సర్జరీలు

మైక్రోస్కోపిక్ సర్జరీ - మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

# విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్

**ఇన్ క్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు**

**నేడు అయన జయంతి**



భగత్ సింగ్ ఈ పేరు వినగానే ప్రతి భారతీయుడి రోమాలు నిక్క పోడుచుకుంటాయి.

" ఇన్ క్విలాబ్ జిందాబాద్ " అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరత మాత దాస్యపు శృంకాలాలు నుండి విముక్తి చేయడం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దివికేగిన నిప్పు కణిక షాహిద్ భగత్ సింగ్.ఆ దేశభక్తుడి ధైర్య సాహసాలు తెలుసుకుందాం బావి తరాలకు తెలియజేద్దాం.

పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ ప్రాంతంలో సెప్టెంబరు 28, 1907 తేదీన కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు భగత్ సింగ్. అప్పటికే అతని కుటుంబసభ్యులు స్వతంత్రపోరాటంలో వున్నారు. ఈ పిల్లాడు పుట్టగానే జైల్ లో ఉన్న వారినందరినీ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అది పిల్లాడు పుట్టిన వేళావిశేషంగా భావించి ఆ బిడ్డకు" భగత్ " అని పేరు పెట్టారు.. భగత్ చిన్నప్పటి నుండే దేశపరిస్థితులు గమనిస్తూ పెరిగాడు..

భగత్ ను 12వ యేట తండ్రి ఆంగ్లేయుల పాఠశాలలో కాకుండా ఆర్యసమాజ్ నడిపే "ఆంగ్లో వైదిక్ "పాఠశాలలో చేర్చాడు. ఖల్సా పాఠశాలలకు కూడా పంపలేదు.

అదే సమయంలో జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది.13 యేళ్ళ భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడు. జలియన్ వాలాబాగ్ కు వెళ్ళి ప్రతీకారం తీసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ రక్తంతో తడిసిన ఆ మట్టిని తిలకంగా తిద్దుకున్నాడు.

గాంధీజీ యుగం ప్రారంభమైంది.భగత్, గాంధీ ప్రసంగాలకు ఆకర్షితులైనాడు. గాంధీజీ స్వాతంత్రం తీసుకుస్తాడని నమ్మాడు. సహాయ నిరాకరణఉద్యమంలో 13యేండ్లకే పాల్గొన్నాడు. స్కూల్ లో విదేశ వస్తువులను తగలబెట్టాడు. ఉదృతిగా జరుగుతున్న సహాయనిరాకరణద్యమం చౌరీచౌరా దగ్గర హింసాత్మకంగా మారడంతో గాంధీజీ ఉద్యమం ఆపి ప్రభుత్వానికి లొంగిపోయాడు..ఇది భగత్ కు నచ్చలేదు..గాంధీ అహింస నినాదం నచ్చలేదు. బోల్షివీక్ విప్లవం సక్సెస్ కావడంతో యూరప్ ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేయసాగాడు. లెనిన్ మార్క్ ఎంగిల్స్ రచించిన పుస్తకాలు చదవసాగాడు..క్రమంగా సామ్యవాదం వైపు మళ్ళాడు.లాహోర్ లోని నేషనల్ కాలేజ్ లో చేరాడు.

భగత్ మంచి గాయకుడు.. కవిత్వం బాగా చెప్పేవాడు. 1923లో హిందీసాహిత్యసమ్మళన్ లో అద్భుతంగా కవితలు చెప్పడంతో దాని అధ్యక్షుడు భీమ్ సేన్ తో పరిచయం అయింది. అతను భగత్ లోని కాంక్షను గమనించి రాంప్రసాద్ బిస్మల్ ,అష్ఫకుల్లాఖాన్ లతో నడపబడుతున్న హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియేషన్ లో చేరమన్నాడు. 16 యేండ్ల కుర్రాడు ?మీసకట్టు కూడా ఏర్పడలేదు..తమ ముందు నిలబడి ఉద్యమంలో చేరతానంటే ఏమిచెప్పాలో బిస్మల్ కు అర్థం కాలేదు?.కానీ అష్ఫకుల్లాఖాన్ కు మాత్రం భగత్ లోని స్వాతంత్రకాంక్ష తీవ్రంగా ఉన్నట్లు కనిపించింది. భగత్ కు సభ్యత్వం ఇచ్చాడు. అక్కడ బిస్మల్ కవితలు భగత్ ను చాలా ఉత్తేజపరిచాయి. 1925 లో కకోరి రైల్ దోపిడీ జరిగింది. 1927లో బిస్మల్, అష్ఫకుల్లాఖాన్, రోహన్ సింగ్ లతో పాటు భగత్ బాబాయ్ ని కూడా ఉరితీశారు.

బిస్మల్, అష్ఫకుల్లా ఖాన్ చనిపోవడంతో హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియన్ ను "హిందూస్తాన్ రిపబ్లిక్ సోషలిష్టు అసోషియేషన్ "గా మార్చారు..

దీనికి చంద్రశేఖర్ అజాద్ , భగత్ సింగ్ , సుఖదేవ్ థాపర్ ,శివరాం, రాజ్ గురు, జై గోపాల్ ముఖ్యసభ్యులు. భారత్ లో తొలి సోషలిష్ట్ సంస్థ ఇదే? ఇదే కాకుండా నౌ జవాన్ సభ , కీర్తి కిసాన్ పార్టీలను స్థాపించి యువకులను విప్లవం వైపు విపరీతంగా ఆకర్షించేలా చేసాడు..

అయితే సైమన్ కమీషన్ కు వ్యతిరేఖంగా నిరసనలు చేస్తున్న లాలాలజపతిరాయ్ గారిని క్రూరంగా కొట్టడంతో ఆయన మరణించారు. దీనికి భగత్ ప్రత్యక్ష సాక్షి. ఆ సంఘటనకు కారణమైన స్కాట్ ను చంపాలని పథకం వేయగా పొరబాటున సాండర్స్ అనే పోలీసును కాల్చిచంపాడు భగత్.

భగత్ ను, సుఖదేవ్ ను చనన్ సింగ్ అనే పోలీసు పట్టుకోగా వీరిని వెంటాడుతూ వస్తున్న చంద్రశేఖర్ అజాద్ చనన్ సింగ్ కాల్చి భగత్ ను,సుఖదేవ్ ను కాపాడి తీసుకెళ్ళిపోయాడు. భగత్ ను కొన్ని రోజులు అజ్ఞాతంలో వుండమనగా?భగత్ సిక్కుల మతవిశ్వాసాలకీ విరుద్ధంగా తలవెంట్రుకలు కత్తిరించుకోని మారువేషంలో కరాచీకి వెళ్ళిపోతాడు. ఇంతలో లార్డ్ కర్జన్ 1905 లో వేసిన విషవిత్తనం మొలకెత్తి విషవృక్షమై హిందూ ముస్లిమ్స్ మధ్య గొడవలకు దారి తీసింది.దీనితో కలత చెందిన భగత్ నాకు మతంలేదు. అది స్వార్థపూరితమైనది..నేను నాస్థికుడినంటూ ప్రకటించాడు.

ఎటువంటి విచారణలేకుండా విప్లవవాదులను అరెస్ట్ చేయవచ్చనే చట్టం లాహోర్ శాసనసభలో ప్రవేశపెడుతున్నారని, దానికి నిరసనగా సభలో బాంబువేసి తర్వాత లొంగిపోయి కోర్టులో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా తన వాదనలు వినిపిస్తానన్న భగత్ మాటలను విప్లవసభ్యులందరూ సమర్థించగా చంద్రశేఖర్ అజాద్ మాత్రం తీవ్రంగా వ్యతిరేఖిస్తూ?ఆంగ్లేయులు అంత విశాలహృదయులు కాదనీ ఆ ఆలోచన విరమించుకోమనీ చెప్పి..తాత్కాలికంగా ఆపుతాడు. అయితే చంద్రశేఖర్ అజాద్ లేని సమయం చూసి డమ్మీ బాంబును లాహోర్ శాసనసభలో వేసి లొంగిపోయాడు భగత్. ఆంగ్లేయుల విచారణలో సాండర్స్ చంపిన విషయం కూడా ఒప్పుకోవడంతో భగత్ ,రాజ్ గురు,సుఖదేవ్ లకు ఉరిశిక్ష పడింది.

25 ఏళ్ళ వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్ చేసిన సాహసం అసామాన్యం. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్ ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలి. ఈరోజు భగత్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయనకు ఘనమైన జోహార్లు అర్పిస్తున్నాము.

# సొంత పార్టీ నేతలే టార్గెట్ చేస్తున్నారా... నిన్న రోజా... ఇవాళ తమ్మినేని

**తిరుపతి, సెప్టెంబర్ 27, (పెన్ పవర్)** వైసిపి ఆత్మ రక్షణలో పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. వైసిపి హయాంలో వైఫల్యాలు బయటకు వస్తున్నాయి.అదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లే నేతల సంఖ్య పెరుగుతోంది. ఒక విధంగా ఇది సంక్లిష్ట పరిస్థితి.అందుకే వ్యూహకర్తలు రంగంలోకి దిగారు. వైసిపి నాయకులతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్నారు. తాజాగా కొడాలి నాని, వల్లభనేని వంశీ వైసీపీ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యారు. కానీ వల్లభనేని వంశీ ఒక్క మాట అనకుండా సైలెంట్ గా ఉన్నారు. అదే సమయంలో కొడాలి నాని సైతం గతానికి భిన్నంగా మాట్లాడారు. ఎక్కడా మాటల్లో మునుపటి దూకుడు తనం ప్రదర్శించలేదు.బూతులు మాట్లాడలేదు. టీటీడీ లడ్డు వ్యవహారంలో వైసిపి తప్పు లేదని మాత్రమే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబుపై సునిశిత విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు వల్లభనేని వంశీ దిగాలుగా కనిపించారు. అయితే అది వ్యూహకర్తల పనేనని ప్రచారం సాగుతోంది.సరిగ్గా ఇదే సమయంలో శ్రీకాకుళంలో మాజీ స్పీకర్ తమ్మినేని సైతం మీడియాతో మాట్లాడారు.గతంలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉండేటప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన తమ్మినేని.. ఇప్పుడు వైసీపీ నేతగా ఒక పద్ధతి ప్రకారం మాట్లాడారు.అయితే వైసిపి ఆత్మ రక్షణలో పడడం వల్లే దాక్కున్న నేతలంతా బయటకు వచ్చారని ప్రచారం ప్రారంభమైంది.ప్రస్తుతం ఏపీలో తిరుమలలో వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. ఈ విషయంలో వైసీపీని కార్నర్ చేసింది టిడిపి కూటమి ప్రభుత్వం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ముప్పేట దాడి చేస్తున్నారు.గత వంద రోజులు మాట్లాడని వారు మీడియా ముందుకు వచ్చారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండించారు. కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కోసమే చంద్రబాబు ఈ తరహా ప్రచారానికి తెర తీసారనిజగన్ ఆరోపించారు. సిబిఐతో పాటు సింగిల్ జడ్జి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టిటిడి చైర్మన్లుగా పనిచేసిన వై వి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలు ఖండించారు. అది తప్పుడు ప్రచారం గా పేర్కొన్నారు. తాజాగా మాజీ మంత్రులు కొడాలి నాని, తమ్మినేని సీతారాం ఈ వివాదం పై మాట్లాడారు. కొడాలి నాని కాస్త కూల్ గా వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై తేలికపాటి విమర్శలకు మాత్రమే పరిమితం అయ్యారు. అయితే స్పీకర్ గా పనిచేసిన సీనియర్ నేత తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు మాత్రం అభ్యంతరకరంగా ఉన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తిరుపతి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. అందులో జంతు కొవ్వు కలిసిందన్నది ఓ నిర్ధారణలో తేలినట్లు టిడిపి నేతలు చెబుతున్నారు. అయితే ఈ తప్పును తమ్మినేని ఒప్పుకున్నట్లు ప్రకటన చేశారు. తప్పు టిటిడిది కాదు.. ఆవుది అంటూ అర్థం వచ్చేలా మాట్లాడారు. సాధారణంగా ఆవాలు, పామాయిల్ తినే ఆవులు ఇచ్చే పాలలో కల్తీ అవుతుందని.. అలా నెయ్యిలో కల్తీ జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ తమ్మినేని చేసిన ప్రకటన వైసీపీకి మరో డ్యామేజ్ చేసే అవకాశం కనిపిస్తోంది.అయితే ఇది ఉద్దేశపూర్వకంగా, రాజకీయ పగతో చేసిన పని అని ఇప్పటివరకు వైసీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. కానీ తమ్మినేని మాత్రం ఏకంగా ఆవుపై నెపం మోపడం హాట్ టాపిక్ అవుతోంది. అసలు ఆయన మట్టిలో ఉండే మాట్లాడుతున్నారా? అని నెటిజన్లు ప్రశ్నించే దాకా పరిస్థితి వచ్చింది. అంటే తమ్మినేని కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్టేనా? నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందా? అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యపై మాట్లాడిస్తే తమ్మినేని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సొంత పార్టీలోనే తమ్మినేని కామెంట్స్ చర్చకు దారితీస్తున్నాయి.ఈ వివాదం కోట్లాదిమంది హిందువుల మనోభావాలకు సంబంధించిన అంశం. చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఈ వివాదములో వైసీపీకి భారీ డ్యామేజ్ జరిగింది. దాని నుంచి బయటపడేందుకు ఆ పార్టీ ఆపసోపాలు పడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ ఒక సీనియర్ నేతగా ఉన్న తమ్మినేని.. ఒక్కసారిగా అలా మాట్లాడేసరికి ఈ వివాదం యూటర్న్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

**ఇక రోజా...**

వైసీపీ ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. గత ఐదేళ్లుగా ప్రత్యర్థులపై టార్గెట్ చేయడంలో ఆమె తీరే వేరు. 2014లో తొలిసారిగా ఆమె నగరి ఎమ్మెల్యేగా గెలిచారు. జగన్ వైసీపీ ఏర్పాటుకు ఆ పార్టీలో చేరి.. ఎమ్మెల్యేగా విజయం సాధించాలన్న తన కలను సాకారం చేసుకున్నారు.అయితే ఐదేళ్ల పాటు వైసీపీ విపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎంతో దూకుడు కనబరిచారు రోజా. జగన్ టీమ్ లో ముఖ్య నేతగా మారిపోయారు. నాడు అధికారపక్షం పై విరుచుకుపడే తీరు ఆకట్టుకుంది.అదే ఆమెను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ వేటుకు కారణమైంది.అయితే



రోజా మాత్రం దూకుడు తగ్గించలేదు. అదే స్పీడ్ తో 2019 ఎన్నికల్లో నగిరి నుంచి రెండోసారి గెలిచారు. అక్కడి నుంచి రోజా వెను తిరిగి చూడలేదు. తొలి మంత్రివర్గంలో ఆమెకు చోటు దక్కలేదు. కానీ విస్తరణలో మాత్రం ఛాన్స్ ఇచ్చారు జగన్. అక్కడి నుంచి ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ఆపై వివాదాస్పదం అయ్యారు. బూతు నేతల సరసన చేరిపోయారు. అదే ఆమెకు ఇబ్బందిగా మారింది. వైసిపి దారుణంగా ఓడిపోయింది. రోజా నగిరి నుంచి భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో కొద్ది రోజులు పాటు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. స్థానికంగా కూడా కనిపించకుండా పోయారుతాజాగా తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో తెరపైకి వచ్చారు రోజా. ఈ విషయంలో సీఎం చంద్రబాబును టార్గెట్ చేసుకున్నారు. అసలు వైసీపీ ది తప్పు కాదన్నట్టు చెప్పుకొచ్చారు. తమ పార్టీని వెనుకేసుకొచ్చారు. అయితే పదుల సంఖ్యలో అనుచరులను వెంటేసుకుని పరచు తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు వెళ్లడం ద్వారా రోజా తీవ్ర వ్యతిరేకతను తెచ్చుకున్నారు. బ్రేక్ దర్శనాలతో ఆమె డబ్బులు దండుకున్నారని ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తిరుమల లడ్డు వివాదం పై మాట్లాడడం జనాల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. ఈ విషయంలో ఆమె మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.అయితే రోజా తనకు తాను అతిగా ఊహించుకున్నారు. లడ్డు వివాదం నేపథ్యంలో ఒక అడుగు ముందుకు వేశారు. తిరుమల ఎవరి హయాంలో మెరుగ్గా ఉందని.. లడ్డు విషయంలో ఎవరిది తప్పు అంటూ ఆమె తన యూట్యూబ్ ఛానల్ లో పోల్స్ పెట్టారు. మెజారిటీ జనాలు చంద్రబాబుకు జై కొట్టారు. కనీస స్థాయిలో కూడా జగన్ ను సమర్ధించలేదు. ఈ పోల్ రిజల్ట్స్ కు సంబంధించి స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ దెబ్బతో రోజా యూట్యూబ్ ఛానల్ ని మూసివేశారు. ఆపై మాట మార్చారు. అసలు తాను యూట్యూబ్ ఛానల్ లో లేనట్టు చెప్పుకొచ్చారు.

# బాలినేని.. నెక్ట్స్ ఏంటీ...

**ఒంగోలు, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఈ లీడర్ జనసేనలోకి వెళు _న్నానన్నారు.. టీడీపీ లీడర్స్ వద్దన్నారు.. అయినా ససేమిరా చివరికి పంతం నెగ్గారు ఆ లీడర్. ఇంతకు అంతలా చెప్పింది చెప్పినట్లు చేసిన ఆ లీడర్ ఎవరో తెలుసా.. మాజీ సీఎం జగన్ సమీప బంధువు.. మాజీ మంత్రి.. రాష్ట్ర రాజకీయాలలో ఎప్పుడూ వినబడే లీడర్.. ఆయనే ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి.ఏపీలో ఎన్నికల అనంతరం టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడగానే.. ఇక వైసీపీ నుండి టీడీపీ, జనసేన పార్టీలలోకి వలసలు ఖాయమనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. వారి అంచనాలకు కొంచెం ఆలస్యమైనా ఇప్పుడిప్పుడే వైసీపీ ప్రముఖ నేతలు.. వలసల పర్వానికి శ్రీకారం చుట్టారు. అయితే ఇక్కడే ఒక పెద్ద చిక్కు కూటమి నేతలకు వచ్చిందనే చెప్పవచ్చు. అదేంటంటే.. ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరేందుకు సిద్దమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిశారు. బాలినేని టీడీపీ బాట పట్టకుండా.. జనసేన వైపు మొగ్గు చూపేందుకు ఓ కారణం కూడా ఉంది. ఆ కారణమే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, అలాగే స్థానిక టిడిపి నేతలు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బాలినేని, తమను వేధించారని, అక్రమ కేసులు బనాయించారని స్థానిక టిడిపి నేతల వాదన. అందుకే జనసేన పార్టీ తలుపును బాలినేని తట్టారన్నదే జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది.జనసేన లో బాలినేని చేరుతున్నట్లు తెలుసుకున్న ఒంగోలు టీడీపీ నేతల ఆగ్రహం అంతా ఇంతా కాదు. జనసేనలో బాలినేనిని ఆహ్వానిస్తూ.. అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం టిడిపి నేతలు తొలగించారు. అంతేకాదు అపరచిత వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను చించివేశారు కూడా. ఇలా బాలినేని చేరికకు టీడీపీ అడ్డుతగులుతున్న సమయంలో ఆయన మాత్రం జనసేనలో చేరడం ఖాయం అంటూ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేనలోకి బాలినేని.. కేవలం కేసుల నుండి తప్పించుకొనేందుకు చేరుతున్నారన్నది టీడీపీ వాదన. ఇటువంటి తరుణంలో బాలినేని చివరకు తన పంతం నెగ్గారనే చెప్పవచ్చు.మంగళగిరిలోని జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వైసీపీకి చెందిన కీలక నేతలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారి రోశయ్య, ఉదయభానులు డిప్యూటీ సీఎం పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి పవన్ పార్టీ కండువా కప్పి సాదరంగా



స్వాగతం పలికారు. ఈ సమయంలో పవన్ కు జ్ఞాపికను సైతం బాలినేని అందించారు. పార్టీ కండువా కప్పిన అనంతరం బాలినేని ఏదో చెబుతుండగా.. పవన్ సైతం ఆసక్తిగా విన్నారు. ఇలా స్థానిక టీడీపీ నేతలు అడ్డు తగిలినా.. జనసేనలో చేరిన బాలినేని నెక్ట్స్ ఏమి చేయనున్నారు ? అలాగే పార్టీలో కీలక పదవిని దక్కించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అలాగే కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన లీడర్ గా బాలినేని మళ్ళీ రాజకీయంగా బలపడి.. చక్రం తిప్పడం ఖాయం అంటున్నారు ఆయన అభిమానులు. ఇది ఇలా ఉంటే బాలినేని చొరవతో మున్ముందు జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రచారం ఊపందుకుంది. ఏదైతేనేమి బాలినేని గారూ.. పంతం నెగ్గారు.. ఇంతకు వాట్ నెక్ట్స్ అంటున్నారు ఆయన దగ్గరి అనుయాయులు.

## నేడు అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవం




అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఇదే రోజు సెప్టెంబర్ 28న నిర్వహించాలని యునెస్కో ద్వారా నిర్ణయించబడింది. ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచడంకోసం ఈ ఉద్యమం ప్రారంభించబడింది. సమాచార హక్కు చట్టం ప్రభుత్వ విధానాల్లో, ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న పద్ధతుల్లో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినది. భారతదేశంలో 2005లో సమాచార హక్కు చట్టం ఏర్పడింది.

2015 నవంబర్ లో ప్రారంభించబడిన ఈ దినోత్సవం 2016, సెప్టెంబర్ 28న మొదటిసారిగా నిర్వహించడం జరిగింది. 2002 సెప్టెంబరులో బల్గేరియా రాజధాని సోఫియాలో అంతర్జాతీయ హక్కు దినోత్సవంగా గుర్తింపు పొంది, అంతర్జాతీయ పౌర సమాజ న్యాయవాదులచే 2012లో మొదలయింది.సెప్టెంబర్ 28వ తేదీన అంతర్జాతీయంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ, ప్రభుత్వ ఆశయాన్ని గురించి ప్రచారం చేయడం జరుగుతుంది.

## మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు... కేటాయింపులు...

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఏపీలో నూతన మద్యం పాలసీ అమలుకు ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. కొత్త మద్యం దుకాణాల నోటిఫికేషన్ కు రంగం సిద్ధమైంది. దీనిపై ఎక్సైజ్ శాఖ తొలి కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలో షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై ప్రత్యేక ఆలోచన చేస్తోంది. కల్లు గీత వృత్తి కులాల జనాభా అంశాన్ని సైతం పరిగణలోకి తీసుకుంటోంది. ఇప్పటికే లైసెన్స్ ఫీజు పై ఒక నిర్ణయానికి వచ్చిన సంగతి తెలిసిందే. వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి.ప్రస్తుతం అవే నడుస్తున్నాయి. ఈనెల 30తో వాటి గడువు ముగియనుంది. అందుకే ఇప్పుడు కొత్తగా మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులను కల్లుగీత వృత్తిదారులకు కేటాయించనుంది.గతం మాదిరిగా ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని డిసైడ్ అయ్యింది. ఈ నూతన విధానం రెండేళ్ల కాల పరిమితి ఉండేలా నిర్ణయించారు. దీని ద్వారా రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. క్వార్టర్ మద్యం ధరను కనిష్టంగా 99 రూపాయలు ఉండాలని నిర్ణయించారు. ఐదేళ్లుగా వైసీపీ ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నాసిరకం బ్రాండ్లు ఎక్కువగా కనిపించాయి. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలో దర్శనమిచ్చేవి.ఇప్పుడు ప్రైవేటు మద్యం దుకాణాల్లో పాపులర్ మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ లిక్కర్ షాపులతోపాటు ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది ప్రభుత్వం.రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వనుంది. లైసెన్సీలు వారి షాపులు పక్కనే వాకింగ్ స్టోర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికోసం అదనంగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. డ్రాట్ బీరు తయారు చేసి విక్రయించే మైక్రో బ్రూవరీలకు మళ్లీ అనుమతి ఇవ్వనున్నారు. అక్కడికక్కడే బీర్లు తయారు చేసి ఇవ్వనున్నారు. బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ సిటీలో ఈ విధానం అమలవుతోంది. వివిధ రాష్ట్రాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి నూతన మద్యం పాలసీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## జనసేనలో చేరికలపై వ్యూహాలు

**విజయవాడ, సెప్టెంబర్ 27,పెన్ పవర్**జనసేనలో వరస చేరికలు పార్టీ నేతలను కూడా ఆలోచనలో పడేస్తున్నాయి. ఎందుకంటే పదేళ్ల నుంచి లేని చేరికలను పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడే ఎందుకు మొదలు పెట్టారన్నది గాజుగ్లాస్ పార్టీ ముఖ్యనేతలకు కూడా అర్థం కాకుండా ఉంది. గత పదేళ్లలో పదుల సంఖ్యలోనే నేతలుండేవారు. బలమైన క్యాడర్‌తో పాటు కాపు సామాజికవర్గం, పవన్ ఫ్యాన్స్ కారణంగా నేతలు చేరకపోయినా 2024 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చింది. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలనే ఎంచుకుని, అందులోనే పోటీ చేసి అన్నింటిలోనూ గెలిచి పవన్ కల్యాణ? పదేళ్ల నుంచి తనపై వస్తున్న విమర్శకుల నోళ్లను మూయించగలిగారు.కానీ అధికారంలోకి రాగానే టీడీపీ కంటే జనసేనలో చేరికలు ఎక్కువగా ఉండటం వెనక ఎవరున్నారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ సొంత నిర్ణయం కాదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది. ఎందుకంటే పవన్ పెద్దగా చేరికలను ప్రోత్సహించరని అందరికీ తెలిసిందే. ఎందుకంటే పవన్ కు నాయకులకంటే అభిమానులు, ఓటుబ్యాంకు పైనే నమ్మకం ఎక్కువ. అలాంటి పవన్ కల్యాణ గత కొద్ది రోజుల నుంచి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనక బలమైన కారణం లేకపోలేదన్న కామెంట్స్ జనసేన నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. దీనికి కారణం ఏమైనా నేతలు ఎక్కువయితే మిగిలిన పార్టీల మాదిరిగా జనసేన తయారవుతుందేమోనన్న ఆందోళన పార్టీ ముఖ్య నేతల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే కొందరు నేతల చేరికకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పారు. ఈ నెల 26వ తేదీన ముగ్గురు వైసీపీ నేతలను జనసేనలోకి చేర్చుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కిలారు రోశయ్య, కృష్ణా జిల్లాకు చెందిన సామినేని ఉదయభాను, ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసులురెడ్డిలు పార్టీలో చేరుతున్నారు. వీరంతా చేరితే ఆ నియోజకవర్గాల్లో టీడీపీ నేతలకు కొంత ఇబ్బందులు ఎదురవుతాయి. అయినా కూడా మిత్రపక్షమైన టీడీపీని కాదని పవన్ ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారన్నది ప్రశ్న. ఎందుకంటే ఆ నియోజకవర్గాల్లో పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్ర, ఒంగోలులో దామచర్ల జనార్థన్ రావు, జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్యలు ముగ్గురూ టీడీపీకి చెందిన బలమైన నేతలు. వారు పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఉంటున్న వారు. అలాంటి వారి నియోజకవర్గంలో వైసీపీ నేతలను పవన్ చేర్చుకుంటున్నారంటే అందుకు బలమైన కారణం ఉండే ఉంటుందని జనసేన నేతలు చెబుతున్నారు. ఈ చేరికల వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని అనుమానిస్తున్నారు. ఆయన సూచనతోనే కొందరి నేతలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు చర్చించుకుంటున్నారు. వైసీపీని కొన్ని కీలక నియోజకవర్గాల్లో నిర్వీర్యం చేయాలంటే జనసేనలో వారిని చేర్చుకోవాలని చంద్రబాబు సూచన మేరకే ఈ చేరికలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు అనుకుంటున్నారు. మరో వైపు తోట త్రిమూర్తులు వంటి వారి చేరికకు నో చెప్పడం కూడా ఈ అనుమానాన్ని మరింత బలపరుస్తుంది. లేకుంటే ఈ సమయంలో పవన్ అంతటి నిర్ణయాలను తీసుకోరన్న టాక్ వినిపిస్తుంది. మరి జనసేన నేతలకు చేరికలపై పవన్ స్పష్టత ఇస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

## వెంకట్రామిరెడ్డిపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగ సంఘం నేతలు కూడా వైసీపీకి మద్దతుగా ప్రకటనలు చేశారు. సచివాలయ ఉద్యోగ సంఘం నేత వెంకట్రామిరెడ్డి ఒక అడుగు ముందుక వేసి వైసీపీ కోసం ప్రచారం చేశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఆయన అదే పని చేయడంతో ఎన్నికల సంఘం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. అప్పట్నుంచి ఆయన సస్పెన్షన్ లోనే ఉన్నారు. తాజాగా ఆయన అధ్యక్షుడిగా ఉన్న ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రభుత్వం ఆ సంఘానికి నోటీసులు జారీ చేసింది.వెంకట్రామిరెడ్డి తమ సంఘం అధ్యక్షుడే అయినా ఆయన వ్యక్తిగత హోదాలోలోనే ఎన్నికల ప్రచారం చేశారని ఆయన ప్రచారానికి తమ సంఘానికి సంబంధం లేదని కార్యవర్గంలోని ఇతర సభ్యులు ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. అదే సమయంలో కార్యవర్గంలోని కొంత మంది రాజీనామా చేశారు. ప్రభుత్వం ఈ సంఘానికి గుర్తింపు రద్దు చేస్తే ఇక ఎన్నికలు ఉండవు. వైసీప అధికారంలోకి వచ్చిన తర్వాత వెంకట్రామిరెడ్డి ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా అయ్యారు. వైఎస్ జగన్ సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. నేరుగా క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లగలరు. ఆయన సిఫారసులతో చాలా మంది అనర్హులకు ప్రమోషన్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి.

# కాన్పూర్ టెస్ట్... వర్షం కారణంగా త్వరగా ముగిసిన తొలి రోజు ఆట

### తొలి రోజు ఆటకు వరుణుడి అంతరాయం

### మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆట రద్దు చేస్తూ అంపైర్ల నిర్ణయం

### ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసిన బంగ్లా



భారత్–బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసింది. వర్షం కారణంగా 35 ఓవర్లు మాత్రమే మ్యాచ్ కొనసాగింది. ఆట మధ్యలో వర్షం పలుమార్లు అంతరాయాలు కలిగించింది. ఆ తర్వాత ఎడతెరిపిలేకుండా పడుతుండడం, మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్టు 3 గంటల సమయంలో అంపైర్లు ప్రకటించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 107 పరుగులుగా ఉంది. క్రీజులో మోమీనుల్ హక్ 40, ముష్ఫికర్ రహీం 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లో టాస్ కూడా ఆలస్యంగానే వేశారు. టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. పర్యాటక జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. బ్యాటింగ్ ఆరంభించిన బంగ్లా ఆదిలోనే రెండు కీలక వికెట్లు నష్టపోయింది. భారత పేసర్ ఆకాశ్ దీప్ చెలరేగడంతో బంగ్లా జట్టు స్కోరు 26 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. తొలుత ఓపెనర్ జకీర్ హసన్ (0)ను ఔట్ చేసిన ఆకాశ్ దీప్... ఆ వెంటనే 29 పరుగుల వద్ద రెండవ వికెట్‌గా షద్మాన్ ఇస్లామ్‌ను (24) ఔట్ చేశాడు.

దీంతో భారత్‌కు శుభారంభం లభించినట్టయింది. ఇక బంగ్లాదేశ్ స్కోర్ 80 పరుగుల వద్ద డేంజరస్ బ్యాటర్, కెప్టెన్ శాంటోను (31) అశ్విన్ ఔట్ చేశాడు. బంగ్లాదేశ్ 80 పరుగులకే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, అశ్విన్ 1 వికెట్ తీశారు.

# 8 టెస్టుల్లోనే 1000 పరుగులు.. బ్రాడ్ మన్ సరసన కామిందు మెండీస్



శ్రీలంక మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కామిందు మెండీస్ టెస్ట్ క్రికెట్ లో అస్సలు తగ్గేదే లేదంటున్నాడు. టెస్ట్ క్రికెట్ లో నిలకడకు మారుపేరుగా దూసుకుపోతున్నాడు. 8 టెస్టుల్లోనే ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంటున్నాడు. గాలే వేదికగా న్యూజిలాండ్ పై జరుగుతున్న రెండో టెస్ట్ తొలి రోజు ఆటలో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని టెస్టు క్రికెట్ చరిత్రలో ఆడిన తొలి 8 టెస్టుల్లో 50కి పైగా స్కోర్ చేసిన తొలి బ్యాటర్ గా చరిత్ర సృష్టించాడు. ఇదే క్రమంలో కేవలం 13 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకొని ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ ప్లేయర్ సర్ డాన్ బ్రాడ్ మన్ సరసన చేరాడు. బ్రాడ్ మన్ 1000 పరుగులు చేయడానికి కేవలం 13 ఇన్నింగ్స్ లు అవసరం కాగా.. మెండీస్ ఆ రికార్డ్ సమం చేశాడు. ఓవరాల్ గా ఈ రికార్డ్ ఇంగ్లాండ్ ఆటగాడు హెర్బర్ట్ సట్‌క్లిఫ్, వెస్టిండీస్ ఆటగాడు ఎవర్టన్ వీక్స్ పేరిట ఉంది. ఇద్దరు 12 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకున్నారు.

ఈ మ్యాచ్ లో మొత్తం 182 పరుగులు చేసిన కామిందు మెండీస్ అజేయంగా నిలిచాడు. అతను డబుల్ సెంచరీ కొట్టకుండానే శ్రీలంక ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది. కామిందు మెండీస్ భారీ సెంచరీకి తోడు కుశాల్ మెండీస్(106) చండీమల్ (116) సెంచరీలు చేయడంతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది

# భారత్-బంగ్లాదేశ్ టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న స్టేడియానికి భద్రతగా కొండముచ్చులు... కారణం ఏంటంటే

### కోతుల బెడద వేగలేక కొండముచ్చులను రంగంలోకి దించిన యూపీసీఏ

### కొండముచ్చులనుచూస్తే సాధారణ కోతులు భయపడి పారిపోతాయంటున్న నిర్వాహకులు

### ప్రేక్షకుల ఆహార పదార్థాలు, ఫోన్లు ఎత్తుకెళుతున్న కోతులు

### కొండముచ్చులతో కోతులకు చెక్

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ వేదికగా భారత్–బంగ్లాదేశ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. గ్రీన్ పార్క్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌కు కోతుల బెడద పొంచివుంది. స్టేడియంలో మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన క్రికెట్ అభిమానుల నుంచి ఆహార పదార్థాలు, మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులను ఈ కోతులు లాక్కెళ్తున్నాయి. ఈసారి టెస్ట్ మ్యాచ్ కావడంతో 5 రోజులపాటు ఈ కోతి చేష్టలు భరించలేమని భావించిన ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) అధికారులు సరికొత్త ఉపాయంతో ముందుకొచ్చారు. ముల్లుని ముల్లుతోనే తియ్యాలి అన్నట్టు కోతులకు కోతులతోనే యూపీసీఏ అధికారులు చెక్ పెట్టారు. కొండముచ్చులను స్టేడియంలో భద్రత కోసం రంగంలోకి దించారు. కొండముచ్చులతో పాటు వాటి



నిర్వాహకులను కూడా స్టేడియంలో నియమించారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. స్టేడియంలో పోలీసుల భద్రత ఉన్నప్పటికీ.. మరో అంచె భద్రతగా ఈ కొండముచ్చులు ఉపయోగపడతాయని చెబుతున్నారు. కోతుల బెడదను నివారించేందుకు కొండముచ్చులను ప్రత్యేకంగా తీసుకొచ్చామని యూపీసీఏ డైరెక్టర్ సంజయ్ కపూర్ చెప్పారు. స్టాండ్స్‌లో కెమెరామెన్లు పనిచేయడం ఇబ్బందికరంగా మారిందని, వారి ఆహారం, పానీయాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆహార పదార్థాలను వానరాలు లాక్కెళ్తున్నాయని కపూర్ వివరించారు. బ్రాడ్‌కాస్టర్ల కెమెరాలు, బౌండరీ రోప్ వద్ద ఉండే తినుబండారాలను కూడా గుర్తించి వస్తున్నాయని, ఆహార పదార్థాలపై నల్లని వస్త్రాలను కప్పాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

**కొండముచ్చులే ఎందుకు?**

ఆహారాన్ని లాక్కునే కోతుల బెడద నుంచి కొండముచ్చులు తప్పిస్తాయని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు. ఇవి ఉంటే సాధారణ కోతులు దగ్గరకు రావని, భయపడి దూరంగా పారిపోతాయని వివరించారు. కాగా కొండముచ్చులు పరిమాణంలో కోతుల కంటే కొంచెం పెద్దగా ఉంటాయి. మూతి నల్లగా, జుట్టు తెల్లగా ఉంటుంది. వీటి అలవాట్లు కూడా భిన్నంగా ఉంటాయి. తేమతో కూడిన అడవులు లేదా రాతి ప్రాంతాల్లో ఉండడానికి ఇవి ఇష్టపడతాయి. చాలా కోతులు వర్షాలు ఎక్కువగా కురిసే అరణ్యాలలో నివసిస్తాయి. ఇవి ఆకులను ఆహారంగా తీసుకుంటాయి. పండిన కాయలను కాకుండా పచ్చి కాయలను తింటుంటాయి.

# హాట్ బ్యూటీల నోట ఆ మాట..అదేంటంటే?







వితిక షేరు యొక్క డ్రెస్ మీ దవడ డ్రాప్ చేస్తుంది

బీచ్ అంటే ఎవరికి ఇష్ట ఉండదు. సాగర తీరం అందాలని ఆస్వాదించాలనే దేశాలు..ఖండాలు సైతం దాటెళ్లిపోతుంటారు సెలబ్రిటీలు. మాల్దీవులతో వివాదం లేనంత కాలం ఎంచక్కా హీరయిన్లు అంతా ఫ్లైట్ ఎక్కి అక్కడ వాలిపోయారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. మాల్దీవులకు ధీటుగా లక్ష్య దీవుల్ని రెడీ చేస్తున్నారు. అండమాన్ దీవులు అంతే అందంగా ఉంటాయి. దేశంలో ఇతర సాగర తీరాలను మరింత వృద్ధిలోకి తీసుకొస్తున్నారు. మరి ఈ బీచ్ బ్యూటీ గురించి హాట్ భామల మనసులో ఏమనుకుంటు న్నారంటే?... నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అలల శబ్దానికి కష్టాలన్నీమర్చిపోతుందిట. మనసు ప్రశాంతంగా ఉటుందదంది. అలాగే శ్రీలీల %–%బీచ్ ని దగ్గర నుంచి చూస్తే భావోద్వేగాలు అదుపులో ఉండవు అంది. చిన్న పిల్లలా మారిపోతుందిట. నీలం రంగు నీళ్ల వైపు అలా చూస్తుంటే మనసు తెలియని ఆనందానికి లోనవుతుందని జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. %ూశ్రీంశీ =ఝఠ% – గొప్ప వ్యక్తిత్వంతో మనసులు గెలుచుకున్న గాయకుడు %–%తీరానాకి సముద్రం రాసే ప్రేమ లేఖలు అలలు%–% అంటూ హాట్ బ్యూటీ కేతిక శర్మ ముందుకొచ్చింది. ఇక అలియాభట్ బీచ్ లో సన్ సెట్ ని చూస్తుంటే ప్రపంచాన్నే మర్చిపోతుందిట. %–%నీళ్లను చూస్తే చాలు మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది. పాడిల్ బోర్డింగ్ అయితే పక్కా ఉండాలి అంటోంది సంయుక్తా మీనన్. ఇక సారా అలీఖాన్ బీచ్ ఇష్టమా? కొండలు చూడటం అంటే ఇష్టమా? అంటే బీచ్ లో సన్ సెట్ ని ఇష్టపడుతన్నట్లు తెలిపింది. ఇక ప్రగ్యా జైశ్వాల్ మనసునైతే సముద్రం దోచేస్తుందిట. అలాగే మాలీవుడ్ బ్యూటీ అనుపమ బీచ్ లో బర్త్ డే చేసుకుంటే ఆ కిక్కే వేరప్పా అంటూ పవన్ కళ్యాణ్ డైలాగ్ కొట్టింది. సూర్యోదయం నుంచి సూర్యాస్త మయం వరకూ బీచ్ లో గడపడం ఎంతో ఇష్టం అంటోంది రకుల్ ప్రీత్ సింగ్. ఇక బీచ్ అందాల్లో ఈ బ్యూటీలంతా ఎలా చెలరేగుతారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. టూపీస్...బికినీ...స్విమ్ షూట్ లో దూరిపోతారు. హాట్ ఫోటోలతో వైవిధ్యమైన భంగిమలతో ఆకట్టుకోవడం పరిపాటే.

కృతి శెట్టి మీరు ఆమె స్టైల్‌పై విరుచుకు పడతారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com